నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
బుధవారం | జూలై 03. 2024 | www.navatelangana.com

4న విద్యాసంస్థల బంద్ విజయవంతం చేయండి

- ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి మధుసూదన్ రెడ్డి



నవతెలంగాణ-మహమ్మదాబాద్
ఈ నెల4వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా విద్యా సంస్థల బంద్ విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి మధుసూదన్ రెడ్డి నాయకులకు పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా నీట్ సమస్య తో 24 లక్షల విద్యార్థుల భవిష్యత్తు చిక్కులో పడిందన్నారు.ఈ విషయంలో కనీసం దేశ ప్రధాని స్పందించకపోవడం విడ్డూరమని తెలిపారు. భారతదేశ ప్రజలు ప్రధానిగా మూడోసారి ఎన్నుకున్న ప్రజల సమస్యలు ఎలాగూ పట్టవు. కనీసం విద్యార్థుల పై కూడా చిన్న చూపు చూడడం బాధాకరమన్నారు. విద్యాసంస్థల బంద్ కు యాజమాన్యాలు సహకరించాలని ఆయన కోరారు.

సంత బజార్ వేలం ముగింపు



నవతెలంగాణ - బాలానగర్
బాలానగర్ మండలం కేంద్రంలో ప్రతి శుక్రవారం జరిగే వారాంతపు సంత మంగళవారం గ్రామ కార్యదర్శి జగన్ అధ్యక్షతన వేలంపాట నిర్వహించారు. ఈ వేలం పాట రెండు సంవత్సరాలు ఉంటుందని తెలిపారు.ఈ వేలంపాట జోగిని శేఖర్ కైవసం చేసుకున్నారు.రూ.5,47,500లకు బాలానగర్ తైబజార్ వేలం దక్కించుకున్న జోగిని శేఖర్ రెండవప్లేస్ లో నిలిచిన మైనార్టీ మహిళా అస్మా సుల్తానా మంగళవారం బాలానగర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఎంపీడీఓ, ఎంపీఓ ,ప్రత్యేక అధికారి ఆధ్వర్యంలో తై బజార్ వేలం నిర్వహించారు.ఈ వేలంపాటలో గ్రామానికి చెందిన ఆరుగురు పోటీ పడ్డారు.పోటీ పోటీ, హోరా ,హోరీగా సాగిన వేలంపాట చివరికి జోగిని శేఖర్‌కు వరించింది.చివరి వరకు గట్టి పోటీ ఇచ్చిన మైనార్టీ మహిళా అస్మా సుల్తానా రెండవ ప్లేస్ లో నిలిచారని తెలిపారు.

అభివృద్ధి పనులు ఆగొద్దు : కలెక్టర్



నవ తెలంగాణ -మహబూబ్ నగర్
పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులు ఆగోద్దని జిల్లా కలెక్టర్ విజయేందిరబోయి అన్నారు. మహబూబ్ నగర్ పట్టణంలోని శిల్పారామం, ట్యాంకు బండ్‌ను ఆమె మంగళవారం సందర్శించారు.శిల్పారామంను పరిశీలించారు.,ట్యాంకు బండ్ అభివృద్ధి పనులు పురోగతి గురించి సంబంధిత అధికారులు కలెక్టర్ కు వివరించారు.జిల్లా కలెక్టర్ వెంట స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

ఎన్టీఆర్ డిగ్రీ కళాశాలలో 3 పీజీ కొత్త కోర్సుల ప్రారంభం

నవతెలంగాణ- మహబూబ్ నగర్



జిల్లా కేంద్రంలోని ఎన్.టి.ఆర్ మహిళా డిగ్రీ కళాశాలలో కొత్తగా 3 పీజీ కోర్సులు ప్రారంభించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.రాష్ట్ర విద్యాశాఖ అయినా కమీషనర్ ఆఫ్ కాలేజియేట్ ఎడ్యుకేషన్ హైదరాబాదు వారు రాష్ట్రంలోనే 3,000 మంది విద్యార్థులతో రెండవ అతిపెద్ద ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలగా పేరొందుతున్న స్థానిక ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాలలో ప్రత్యేకంగా మహిళా విద్యను ప్రోత్సహించే దిశగా 2024 -25 విద్యాసంవత్సరానికి గాను మూడు పోస్టు గ్రాడ్యుయేషన్ కోర్సులైన ఎమ్మెస్సీ (రసాయన శాస్త్రం), ఎమ్మెస్సీ (గణితశాస్త్రం), ఎం ఏ(తెలుగు) సబ్జెక్టుల్లో ప్రతి సబ్జెక్టుకు 60 సీట్ల చొప్పున, అలాగే జంతుశాస్త్రం పిజి కోర్సు కూడా వీటితోపాటు కొనసాగుతుందని తెలిపారు. అడ్మిషన్ ప్రక్రియలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం యూనివర్సిటీ ఆధ్వర్యంలో నిర్వహించే కామన్ పోస్ట్ గ్రాడ్యుయేషన్ ప్రవేశ పరీక్ష లో పొందిన ర్యాంకు ఆధారంగా కళాశాలలో సీట్లు కేటాయిస్తారని తెలిపారు., ఈ సదవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు.

నేడు ఎమ్మెల్యే పర్యటన

నవతెలంగాణ బాలానగర్
గిరిజన తండాలలో నిర్మించినగ్రామపంచాయతీ భవనాలను జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి మండల పరిధిలోని పెద్ద భావితాండ మన్నెగూడ గ్రామాలలో నిర్మించిన నూతన గ్రామపంచాయతీ భవనాలను శాసనసభ్యులు బుధవారం ప్రారంభిస్తారని ఎంపీడీవో శరత్ బాబు తెలిపారు. అనంతరం 11:30 గంటలకుమండల పరిధిలోని చిన్నంగుల గడ్డ తండాలో కార్యక్రమంలో పాల్గొంటారని ఆయన తెలిపారు.అనంతరం రెండున్నర గంటలకు మండల ప్రజా పరిషత్ కార్యాలయావరణలో సంవత్సరాలు పదవి కాలం పూర్తి చేసుకున్న సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో తెలిపారు.

ఐలమ్మ విగ్రహ ప్రతిష్టాపనకు విరాళం సేకరణ



నవతెలంగాణ- బాలానగర్
తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు సాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఏర్పాటు చేయుట కోసం బాలానగర్ మండల కేంద్రంలో విగ్రహ ప్రతిష్టాపన కోసం అర్హులైన వారి వద్ద మంగళవారం సంఘం సభ్యులు విరాళాలు సేకరించారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా ఓబీసీ సెల్ చైర్మన్ తిరుపతి, నేరళ్లపల్లి ఎంపీటీసీ లింగు నాయక్, గిరిజన నాయకులు బాలు నాయక్, పలువురి వద్ద విరాళాలు సేకరించారు. మండల రజక సంఘం అధ్యక్షులు విట్యాల శేఖర్. మాజీ అధ్యక్షుడు బోడ జానంపేట యాదయ్య, బాలానగర్ మండల బీఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు రవికుమార్, భాస్కర్ పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికులకు వేతనాలు ఇవ్వండి

- ఐఎఫ్టియు రాష్ట్ర సహాయ కార్యదర్శి వెంకటేష్

నవతెలంగాణ- హన్వాడ
మండల పరిధిలోని గ్రామపంచాయతీ కార్మికుల మండల అధ్యక్షులు ధర్పల్లి బాలకృష్ణయ్య అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఐఎఫ్టియు రాష్ట్ర సహాయ కార్యదర్శి వెంకటేష్ ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న కార్మికులకు ఆరు నెలలుగా జీతాలు ఇవ్వడం లేదన్నారు. ఆరు నెలల నుంచి జీతాలు రాకపోతే వారి కుటుంబాలలో ఇబ్బందులు ఏర్పడతాయని ఉన్నాయన్నారు. ఒక్కరి జీవితంలో నలుగురు పనిచేసి తీసుకుంటున్నారన్నారు. దీనిపై గతంలో పలుసార్లు అధికారులకు ఫిర్యాదు చేసిన ఎలాంటి స్పందన రాలేదన్నారు. వెంటనే జీతాలు విడుదల చేసి పంచాయతీ కార్మికులను ఆదుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వెంకట రాములు, మండల ప్రధాన కార్యదర్శి తిమ్మన్న, మాజీ మండల అధ్యక్షులు చెన్నయ్య, మండల కార్యనిర్వహణ అధ్యక్షులు రాములు, భీమయ్య, గంగాపురి నాగరాజు, నరేష్ శీను, హనుమయ్య, వెంకటయ్య ,ఆంజనేయులు, నరసింహులు ,దశరథం, చెన్నమ్మ పాల్గొన్నారు.

బూరుగుపల్లి గ్రామపంచాయతీకి బీసీ జనరల్ రిజర్వేషన్ కేటాయించాలి

నవతెలంగాణ- జడ్చర్ల
బూరుగుపల్లి గ్రామపంచాయతీకి బీసీజనరల్ రిజర్వేషన్ కేటాయించాలని బీసీసేన మండలప్రధాన కార్యదర్శి గొడుగు నర్సిములు అన్నారు.రాబోయే సర్పంచ్ ఎన్నికలలో బూరుగుపల్లి గ్రామపంచాయతీకి బీసీ జనరల్ రిజర్వేషన్ కేటాయించాలని జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో డిఆర్ఓ రవికుమార్‌ను కలిసి మెమోరాండం అందజేశారు.కార్యక్రమంలో బూరుగుపల్లి యువకులు,కన్నయ్య, కురుమూర్తి,రాములు,రాజు,వినోద్ పాల్గొన్నారు.



ముసురుతున్న వ్యాధులు

- వ్యాధులతో వణుకుతున్న పాలమూరు
- రోగులతో కిటకిట లాడుతున్న ఆస్పత్రులు
- వారం రోజుల్లోనే రెట్టింపు మలేరియా, డయేరియా కేసులు
- ప్రతి రోజు వందలాది మంది మంచం పడుతున్న వైనం

ఎండాకాలం చివర వర్షాకాలం ప్రారంభరంలో ఉమ్మడి జిల్లా ప్రజలను వ్యాధులు చుట్టుముడుతున్నాయి. ఒక వైపు చిరుజల్లులు, మోస్తారు వర్షాలు జిల్లా ప్రజలను రోగాల బారిన పడేలా చేస్తున్నాయి.వాంతులు వీరేచనాలు, చర్మవ్యాధులు,జ్వరాలతో ఆస్పత్రులు కిటకిట లాడుతున్నాయి.వారం రోజుల్లోనే ప్రభుత్వాస్పత్రుల్లో ఓపీ మూడు రెట్లు పెరిగాయంటే వ్యాధుల తీవ్రత ఎలా ఉందో మనకు తెలుస్తోంది.ముఖ్యంగా నల్లమల ఎజెన్సీ వాసులు, లోతట్టు ప్రాంతాలల్లో నివసిస్తున్న పేదలు విషజ్వరాలతో ఇబ్బందిపడుతున్నారు.

నవతెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి
పాలమూరు జిల్లాలో వారం రోజులుగా కురుస్తున్న వర్షాలు, ముసురు,చల్లటిగాలులు లోతట్టు ప్రాంత వాసులు, ఎజెన్సీ వాసులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. వారం రోజులుగా వాతావరణంలో వచ్చిన మార్పులు ముసురు వర్షాల ఒక వైపు రైతులు పంట పొలాల్లో ఉండగా విషరోగాల బారిన పడిన వారు ఆస్పత్రులకు పరుగులు పెడుతున్నారు. మహబూబ్‌నగర్ జిల్లా ఆస్పత్రిలో సాధారణంగా ఔట్ పేషెంట్లు ప్రతిరోజు 700లకు మించి పేషెంట్లు వచ్చేవారు కాదు.గత వారం రోజులుగా 12 వందల మందికి పైకి పేషెంట్లు ఆస్పత్రికి వస్తున్నారు. వచ్చిన వారిలో 20 శాతం మంది ఇన్ పెషెంట్లుగా చేరిపోతున్నారు.ఉమ్మడి జిల్లాలో 15 ప్రధాన ఏరియా ఆస్పత్రులతో పాటు ఐదు జిల్లా ఆస్పత్రులున్నాయి. వనపర్తిలో 13, గద్వాల 10, నాగర్‌కర్నూల్‌లో 27, మహబూబ్‌నగర్‌లో15, నారాయణ పేటలో13, ప్రాథమిక ఆరోగ్య కేంద్రా లున్నాయి. గత వారం రోజులుగా ఆస్పత్రుల్లో వైరల్ జ్వర పీడుతుల సంఖ్య రెట్టింపు అయ్యింది. జడ్చర్ల పట్టణ కేంద్రంలో రెండేళ్ల క్రితం 100 పడకల ఆస్పత్రిని నిర్మించారు. అక్కడ సాధారణం కంటే రోగుల సంఖ్య రెట్టింపు అయ్యింది. అనంతపూర్ జిల్లా గుంతకల్లుకు చెందిన సునిత ఆమే భర్త రాజశేఖర్ ఓ చికెన్ సెంటర్‌లో పనిచేస్తున్నారు. రెండు రోజులుగా సునితకు వాంతులు వీరేచనాలలో జడ్చర్ల ఆస్పత్రికి చేరింది. ఆమే పరిస్థితి నిలకడగా ఉంది.నవాబ్‌పెటకు చెందిన వెంకటమ్మకు దోమ కాటు వల్ల కాళ్లకు కురుపులు వచ్చి ఆస్పత్రిలో చేరింది. మూడు రోజులుగా చికిత్స తీసుకుంటున్నారు. జడ్చర్ల పట్టణానికి చెందిన జీబున్నిసా బేగంకు ఆకస్మాతుగా బీపీ పెరిగి పడిపోయి కింద పడిపోయింది.చాంది అనే గిరిజన మహిళ కాళ్ల వాపులతో ఆస్పత్రికి చేరింది.రెండు కాళ్ల వాపుకు కారణం పచ్చగడ్డిలో ఉండే దోమలే కారణం అంటూ జడ్చర్ల పట్టణంలోని ఆస్పత్రి వర్గాలు చెబుతున్నాయి. జడ్చర్ల మండలం కిష్టారం గ్రామానికి చెందిన అంజమ్మ కడుపులో నొప్పితో ఆస్పత్రిలో చేరింది. మండల కేంద్రానికి చెందిన చంద్రకాంత్ ఉన్నట్టు ఉండి స్పృహ తప్పి పడిపోయాడు. దీంతో ఆయనను ఆస్పత్రి చేరిన 10 నిమిషాల్లోనే చనిపోయినట్లు డాక్టర్లు ధృవీకరించారు.ఇలాంటి ఘటనలు జడ్చర్ల ఆస్పత్రికి నిత్యం వస్తున్నాయి.ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల నుంచి రోగాల బారిన పడిన వారు అధికంగా వస్తున్నారు.శుద్ధమైననీరు,ఆహారం లేకపోవడంవల్ల వాధులకు గురౌ తున్నారు.ముఖ్యంగా డయేరియా, మలేరియా టైఫాయిడ్ వంటి జ్వరాలు సోకు తున్నాయి. ముఖ్యంగా ఆస్పత్రులు నిండితే వారికి చికిత్స అందించేందుకు సిబ్బంది లేరని రోగులు తెలిపారు.





దోమలు కరిచి కాళ్లు వాస్తున్నాయి

దోమల కాటు వల్ల నాకు కాళ్లకు వాపులు వస్తున్నాయి.కనీసం నడవడానికి కూడా వీలు లేకుండా పోయింది. రెండు రోజులుగా ఆస్పత్రిలో ఉన్నా... వాపు తగ్గడంలేదు.వాంతులు, వీరేచనాలతో ఆస్పత్రిలో చేరాను.

వెంకటమ్మ, జడ్చర్ల



వైరస్ దోమలు కుడితేనే ప్రమాదం

మనకు దోమల సీజన్ మొదలు కాలేదు.వర్షాలు బలంగా కురిసి దోమలు విజృంబిస్తే.. ఈసమస్య వస్తోంది. ముఖ్యంగా దోమ గుడ్డుపెట్టి లార్వ దశ తర్వాత వైరస్ దోమ తయారవుతోంది. వైరస్ లేని దోమలు ప్రమాదకరమేమి కావు. జిల్లాలో డెంగీ మూడు, మలేరియా ఒకటి నమోదయ్యింది.

సుధాకర్‌లాల్, డీఎంఅండ్‌హెచ్ఓ నాగర్‌కర్నూల్

మనిషి జీవితంలో అతి ముఖ్యమైనవి వృక్షాలే : ఎమ్మెల్యే

నవతెలంగాణ -మహబూబ్ నగర్
మనిషి జీవితంలో అతి ముఖ్యమైనవి వృక్షాలే అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం మహబూబ్ నగర్ గ్రామీణ మండలంలోని మన్యంకొండ శ్రీ అలివేలు మంగమ్మ దేవాలయం ఆవరణ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమాన్ని, అటవీ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు.ఈ "వన మహోత్సవం " కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీమతి స్వర్ణాసుధాకర్ రెడ్డి , జిల్లా కలెక్టర్ విజయేందిర బోయితో కలిసి చెట్లు నాటి "వన మహోత్సవం" కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహబూబ్ నగర్ జిల్లా కు లక్షల టార్గెట్ నిర్ణయించారని, గతంలో మాదిరిగా రికార్డులకోసం కాకుండా ప్రతి చెట్టును బతికించేందుకు ప్రతి ఒక్కరి పైన బాధ్యత ఉందని, అందుకే సామాజిక కార్యకర్తలను కూడా ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం చేయడం జరిగింది అని ఆయన స్పష్టం చేశారు. ఆరు సంవత్సరాల పిల్లవాడి మొదలు 60 సంవత్సరాల వారి వరకు ప్రతి వర్గం వారు మొక్కలను నాటి కాపాడాలని రైతులు సైతం మొక్కలు నాటి సహకరించాలని ఆయన కోరారు. వృక్షాలు తగ్గితే మనిషి మనుగడ కూడా కష్టతరమే అవుతుందని, అందుకే ప్రతి ఒక్కరూ విధిగా కనీసం పది చెట్లను నాటి భవిష్యత్తు తరాలకు బాసటగా నిలవాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీమతి స్వర్ణాసుధాకర్ రెడ్డి , జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి,స్థానిక సంస్థలఅదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్.మోహన్ రావు,జడ్పీ. సిఈ.ఓ రాఘవేందర్ రావు, డిఆర్‌డిఓ నర్సింహులు, డిఎఫ్ఓ సత్యనారాయణ, డి.పి.ఆర్.ఓ శ్రీనివాస్, అర్.డి. ఓ నవీన్, తహసిల్దార్ సుందర్ రాజ్, ఇంచార్జీ ఎంపీడీ.ఓ నరేందర్ రెడ్డి, మన్యంకొండ దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు, లయన్ నటరాజ్, లయన్ బాబుల్ రెడ్డి,వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



స్టాప్ డయేరియా కార్యక్రమం ప్రారంభం

నవ తెలంగాణ- మహబూబ్ నగర్
5 సంవత్సరాల లోపు పిల్లలలో డయేరియా మరణాలు నివారించుటకు స్టాప్ (స్టాప్) డయేరియా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు.మంగళవారం మహబూబ్ నగర్ పట్టణం లో రామయ్య బోలి అర్బన్ హెల్త్ సెంటర్ లో స్టాప్ డయేరియా క్యాంపెయిన్ ను జిల్లా కలెక్టర్ పిల్లలకు ఓ.అర్.ఎస్.ప్యాకెట్ లు,జింక్ సిరప్ అంద చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలు అర్బన్ ఆరోగ్య కేంద్రాల పరిధిలో ఉన్న ఐదు సంవత్సరాల పిల్లలకు ఏ ఒక్కరు కూడా డయేరియా గురి కాకుండా ముందు జాగ్రత్తచర్యల చర్యలలో భాగంగా జులై 1వ తేదీ నుండి ఆగస్టు 31వ తేదీ వరకు డయేరియా క్యాంపెయిన్ రాష్ట్ర వైద్యారోగ్య శాఖ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.పి.హెచ్. సి ల,అర్బన్ హెల్త్ సెంటర్ ల పరిధిలో ఉన్న ఐదు సంవత్సరాలలో పిల్లల ఉన్న గృహాలను ఏ.ఎస్.ఎం.లు,ఆశా వర్కర్ లు గుర్తించనున్నట్లు తెలిపారు.ప్రతి గృహంలో ఓ ఆర్ ఎస్ ప్యాకెట్ అందజేసి ఓఆర్ఎస్ ప్యాకెట్ ఏ విధంగా ద్రావణాన్ని కలపాలి ఎంత మోతాదుల కలపాలి అవగాహన కలిగిస్తూ అన్ని గృహాలను సందర్శించి ప్యాకెట్లు అందచేస్తారని తెలిపారు.ఒక గృహంలో ఒక బాబు ఉంటే ఒక ప్యాకెట్ ఇద్దరు ఉంటే రెండు ప్యాకెట్ ఆ విధంగా ఆ యొక్క పరిధిలో ప్రతి ఆశ కార్యకర్త ప్రతి ఆరోగ్య కార్యకర్త గృహ సందర్శన చేసి ఈ యొక్క ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను అందజేయడం జరుగుతుందని తెలిపారు.
అదేవిధంగా గర్భిణీ స్త్రీలకు ఈ యొక్క ఓ ఆర్ ఎస్ పాకెట్,జింక్ పైన అవగాహన కలిగిస్తారని తెలిపారు. ప్రతి అంగన్వాడీ కార్యకర్త దగ్గర ఉన్న పిల్లలకు మరియు అంగన్వాడీ పరిధిలో ఉన్న పరిధిలో ఉన్న తల్లిదండ్రులకు ఓఆర్ఎస్ ప్యాకెట్ పై,జింక్ సిరప్ పై అవగాహన కల్పించడం జరుగుతుందని అన్నారు.



ప్రతి ఆరోగ్య కేంద్రంలో జింకు ఓఆర్ఎస్ కార్నర్స్ ఏర్పాటు చేయడం జరుగుతుంది వచ్చిన వారికి అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.కె .కృష్ణ, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ శంకర్ బిలకంటి,అదనపు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ శ్రీధర్ రెడ్డి , జిల్లా పిఓడిటి అధికారి డాక్టర్ శశికాంత్ , జిల్లా మలేరియా అధికారి డాక్టర్ భాస్కర్ నాయక్ , జిల్లా కుష్టు నివారణ అధికారి డాక్టర్ జరీనా భాను , అర్బన్ హెల్త్ సెంటర్ డాక్టర్ గౌతమి, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ,వార్డ్ కౌన్సిలర్ రషీద్ ముస్తాక్ తదితరులు పాల్గొన్నారు.

అన్ని వర్గాల అభ్యున్నతి కోసం పనిచేస్తాం

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

నవ తెలంగాణ మహబూబ్ నగర్
అన్ని వర్గాల అభ్యున్నతి కోసం పనిచేస్తాం అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి గారు అన్నారు. మంగళవారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 42 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి ,షాది ముబారక్ చెక్కులను ఆయన అందించి మాట్లాడుతూ గత బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ రాష్ట్రం పూర్తిగా అప్పుల కుప్పగా మారిందని, అయినప్పటికీ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క సారథ్యంలో కళ్యాణ లక్ష్మి కి సంబంధించిన చెక్కు లకు ఏవిధమైన ఆటంకం కలుగకుండా ఉండేందుకు చర్యలు తీసుకొని ఈ రోజు ఆడబిడ్డల తల్లులకు చెక్కులు పంపిణీ చేయడం జరిగింది అని ఆయన స్పష్టం చేశారు. ఏ తల్లి తండ్రి కూడా ఆడబిడ్డలకు పెళ్లి చేసి అప్పుల పాలు కాకూడదనే మంచి ఆలోచనతో ఈరోజు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందించడం జరిగింది అని ఆయన చెప్పారు. కళ్యాణ లక్ష్మి మరియు షాది ముబారక్ ల విషయం లో ఎవరైనా డబ్బులు అడిగితే మా క్యాంపు కార్యాలయంలోని మా సిబ్బందికి తెలియజేయాలని ఆయన చెప్పారు. మధ్యలో చదువు ఆపి పెళ్ళిళ్ళు చేసుకున్న మీ పిల్లలకు ప్రభుత్వ కళాశాలల్లో ఉన్నత చదువులు చదివించాలని,



వారి కాళ్ళ మీద వాళ్ళు నిలబడే విధంగా మీరు కృషి చేయాలని ఆయన లబ్ధిదారులకు సూచించారు. ఈ ప్రభుత్వం మహిళా సంక్షేమానికి పెద్దపీట వేస్తూ ఎన్నో సంక్షేమ పథకాలు మహిళల కోసం తీసుకొస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ గ్రామీణ తహసీల్దార్ సుందర్ రాజ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లు నర్సింహ్మారెడ్డి, ఎంపీటీసీ నాగరాజు, గోవింద్ యాదవ్, ధర్మాపూర్ నర్సింహ్మారెడ్డి, మేఘారెడ్డి, మాధవ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు.

చెట్లు ఉంటేనే మానవుల మనుగడ :ఎమ్మెల్యే



నవతెలంగాణ- హన్వాడ
చెట్లు ఉంటేనే మానవుల మనుగడని, మనిషి జీవితంలో అతి ముఖ్యమైన వృక్షాలే అని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని పిల్లి గుండు తండా దగ్గర ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ భవనాన్ని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ అడవులను కాపాడేందుకు బీట్ ఆఫీసర్లు నిరంతరం పనిచేస్తున్నారని అన్నారు చెట్లు ఉంటేనే మానవుల మనుగడ సాధ్యమవుతుందన్నారు.అనంతరం ఏర్పాటుచేసిన వన మహోత్సవ కార్యక్రమంలో కలిసి మొక్కలను నాటారు.ప్రతి ఒక్కరూ 10 చెట్ల బాధ్యతగా పెంచాలని అన్నారు.కార్యక్రమంలో ఎంపీడీవో యశోదమ్మ,మండలఅధ్యక్షుడు మహేందర్, సత్యం, వెంకటయ్య, మండల నాయకులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ మొక్క నాటాలి



నవతెలంగాణ- జడ్చర్ల
ప్రతి ఒక్కరూ మొక్క నాటాలని ప్రిన్సిపాల్ డా. అప్పియ చిన్నమ్మ అన్నారు. ప్రధానమంత్రి మోడీ పిలుపు మేరకు అమ్మకు ప్రేమతో - ఒక మొక్క కార్యక్రమం భారత ప్రధానమంత్రి మోడీ పిలుపు మేరకు అమ్మకు ప్రేమతో ఒక మొక్క కార్యక్రమాన్ని స్థానిక డా. బూర్గుల రామకృష్ణ రావు ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాలలో ని తెలంగాణ బొటానికల్ గార్డెన్ లో ఎన్ఎస్ఎస్ యూనిట్ -3 ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.మొక్కలు నాటడం అనే కార్యక్రమాన్ని కార్యరూపం చేసి మొక్కలు పెంచే కార్యక్రమంగా మార్చుచేసి సుమారు 6 వేల పైచిలుకు మొక్కలను చెట్లు తీర్చిదిద్దిన ఘనత తమ కళాశాలకు ఉందని కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాసులు పేర్కొన్నారు. తెలంగాణ బొటానికల్ గార్డెన్ లో గత 5 సంవత్సరాలు గా మొక్కలు నాటుతూ వాటి బాగోగులు చూస్తూ సంరక్షిస్తున్నామని గార్డెన్ సమన్వయకర్త డా. సదాశివయ్య తెలిపారు. ఇటీవల భారత ప్రధాని మన్‌కీ బాత్ లో పర్యావరణ పరిరక్షణ గురించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ తల్లి కోసం ఒక మొక్క నాటాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అప్పియ చిన్నమ్మ వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, అధ్యాపకులు లత, వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

దివిటిపల్లి డబల్ బెడ్ రూమ్‌లకు రోడ్డు మరమ్మతు చేయాలి

నవతెలంగాణ- మహ బూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి
దీవిటిపల్లి డబల్ బెడ్ రూమ్ లకు రోడ్డు మరమ్మతులు చేయాలని డబల్ బెడ్ రూమ్ అభివృద్ధి ఐక్యవేదిక అధ్యక్ష కార్యదర్శులు సురెందర్ రెడ్డి కడియాల మోహన్ సలహా దారులు నల్లవెల్లి కురుమూర్తి వి రాఘవేందర్ గౌడ్ అన్నారు. బ్రిడ్జి కింద వీధిలైట్లు ఏర్పాటు చేసి శిథిలావస్థలో ఉన్న రోడ్డును మరమ్మతు చేయాలని మంగళవారం డబల్ బెడ్ రూమ్ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో బ్రిడ్జి కింద మురుగు నీటిలో నాట్లు వేసి నిరసన తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ కాలనీలో 1024 ఇండ్లు ఉన్నాయని అక్కడ మౌలిక సౌకర్యాలైన మహబూబ్‌గర్ నుంచి డబల్ బెడ్ రూమ్ కాలనీ కి వెళ్లే రోడ్డు శిథిలావస్థలో చేరుకొని రైల్వే అండర్ గ్రౌండ్ బ్రిడ్జి కింద మూడు ఫీట్ల నీళ్ళు నిలుస్తున్నమూడు ఫీట్ల నీళ్ల వస్తున్నాయ రాకపోకలకు తీవ్ర అంతారాయం కలుగుతుందన్నారు.రైల్వే స్టేషన్ ముందల ఉన్న మెయిన్ రోడ్డు పక్కకు ఆనుకొని ఉన్న పాతబావి అత్యంత ప్రమాదకరంగా ఉందని దానికి ప్రహరీ గోడ ఏర్పాటు చేసి రక్షణ కల్పించాలని కోరారు.ఇంటర్నల్ సీసీ రోడ్లు ,మురికి కాల్వలో నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు. నిరసనలో డబల్ బెడ్ రూమ్ అభివృద్ధి కమిటీ సహాయ కార్యదర్శి రాజ్‌కుమార్,నాయకులు సంజయ్ కుమార్, శశి కుమార్ ,బాబి,అఖిల్ ,సోను, హరి తదితరులు పాల్గొన్నారు.



బస్సు సౌకర్యం కల్పించండి



నవతెలంగాణ-వీపనగండ్ల

మండల పరిధిలోని బొల్లారం గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలంటూ మంగళవారం సీపీఐ(ఎం) గ్రామ కమిటీ ఆధ్వర్యంలో వనపర్తి డిపో అధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు వి.కృష్ణయ్య, బాలగౌడ్ మాట్లాడుతూ కరోనా సమయంలో గ్రామానికి బస్సు సౌకర్యం నిలిపివేశారన్నారు. దీంతో విద్యార్థులు పాఠశాలలకు, గర్భిణులు, రోగులు ఆస్పత్రికి వెళ్లాలన్నా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని అనేక సార్లు అధికారులకు విన్న వించడంతో పాటు మంత్రి జూపల్లి కృష్ణారావు దృష్టికి తీసుకు వెళ్లినా ఫలితం లేదన్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని లేదంటే గ్రామస్తులతో కలిసి ఆందోళన చేపడ్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు రామకృష్ణ, పరమేష్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు

రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

• వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

నవతెలంగాణ-పెబ్బేరు

రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన పెబ్బేరు మండలం వై శాఖపూర్ గ్రామానికి చెందిన రైతు నాగరాజు కుటుంబానికి మంజూరైన రూ.5 లక్షలరైతు బీమా చెక్కును మంగళవారం ఎమ్మెల్యే మృతుడి భార్య ఈశ్వరమ్మకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి బ్లాక్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్, మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, మాజీ డైరెక్టర్ రాములు,రామన్ గౌడ్, తోమాలపల్లి రాము, రామకృష్ణ,తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలి

• ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆది



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

నవతెలంగాణ- వనపర్తి రూరల్

వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 4న చేపట్టనున్న విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ వనపర్తి జిల్లా కార్యదర్శి ఎం.ఆది పిలుపు నిచ్చారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో మంగళవారం ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.ఆది, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు నరేష్, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు వెంకటేష్ మాట్లాడుతూ అసమర్థ ఎన్‌టీఏను రద్దు చేయాలని, కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేసి ఇటీవల నెట్ , నీట్ రాసి నష్టపోయిన విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వాలని, పీహెచ్‌డీ అడ్మిషన్ల కోసం ఇటీవల ఆమోదించిన నెట్ స్కోర్ విధానాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 4వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా చేపట్టన్ను విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయాలని కోరారు. విద్యాసంస్థల యాజమాన్యాలు స్వచ్ఛందంగా బంద్‌కు సహకరించాలని వారు కోరారు. సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు భరత్ ,సాయి, మహేష్ తదితరులు పాల్గొన్నారు

బంద్‌ను జయప్రదం చేయండి



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి రామకృష్ణ

నవతెలంగాణ-వీపనగండ్ల

ఈనెల 4న రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి రామకృష్ణ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో వైద్య విద్య ప్రవేశ పరీక్ష (నీట్) ప్రశ్నా పత్రం లీక్ చేసి విద్యార్థుల జీవితాలతో కేంద్ర ప్రభుత్వం చెలగాట మాడిందని విమర్శించారు. నీట్‌లో నష్టపోయిన విద్యార్థులకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలన్నారు. వివిధ యూనివర్సిటీలో విద్యార్థులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తి వేసి యూనివర్సిటీలో ప్రజాస్వామ్యయుత వాతావరణం కల్పించాలన్నారు. కేంద్రం నిర్వహిస్తున్న పరీక్షల నిర్వహణ రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పజెప్పాలన్నారు. ప్రభుత్వ పాఠశాల మూసివేతను ఆపివేసి వసతులను కల్పించాలని పాఠశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. విద్యారంగ సమస్యలపై నిర్వహించే బంద్‌కు ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలను స్వచ్ఛందంగా మూసివేసి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు నవీన్ ,అశోక్ తదితరులు పాల్గొన్నారు

రైతుల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

• సింగిల్ విండో చైర్మన్ రామన్ గౌడ్



సమావేశంలో మాట్లాడుతున్న సింగిల్ విండో చైర్మన్ రామన్ గౌడ్

నవతెలంగాణ -వీపనగండ్ల

రైతుల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని తూముకుంట సింగిల్ విండో చైర్మన్ రామన్ గౌడ్ అన్నారు. మండల పరిధిలోని తూముకుంట గ్రామంలోని రైతు వేదిక భవనంలో మంగళవారం రైతు భరోసాపై రైతుల అభిప్రాయ సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా సహకార బ్యాంక్ అధికారి, వ్యవసాయాధికారులు రైతులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. అనంతరం రైతు భరోసాపై రైతుల నుంచి అభిప్రాయాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు భాస్కర్ నాయక్, శ్రీనివాస్ రెడ్డి, నరసింహా, సీఈవో రాము, ఏఈఓలు రైతులు పాల్గొన్నారు.

రైతుల అభిప్రాయ సేకరణ



నవతెలంగాణ-ఆత్మకూర్

ఆత్మకూరు పట్టణంలోని ప్రాథమిక సహకార సంఘ భవనంలో మంగళవారం రైతు భరోసాపై ప్రత్యేక మహాజన సమావేశం నిర్వహించి రైతుల అభిప్రాయ సేకరణ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షుడు గాడి కృష్ణమూర్తి మాట్లాడుతూ ఏది వ్యవసాయ భూమి, ఏది వ్యవసాయేతర భూమి గుర్తించడానికి రెవెన్యూ వ్యవసాయ శాఖ అధికారులు గుర్తించి రైతు భరోసా అమలు చేయాలన్నారు. అనంతరం ప్రాథమిక వ్యవసాయ సంఘ డైరెక్టర్లు, రైతులు తమ అభిప్రాయాలను తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక సహకార సంఘం ముఖ్య కార్యనిర్వాహాధికారి నరేష్, కురుమూర్తి, నరేందర్, వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘం డైరెక్టర్లు, ఆత్మకూరు వ్యవసాయ అధికారి ఉదయ్‌కుమార్, వ్యవసాయ విస్తరణ అధికారి మహేశ్వరి పిఏసిఎస్ డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

ప్రభుత్వాస్పత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచాలి

• ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లి ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న పేదలు
• ప్రభుత్వ వైద్యంపై నమ్మకం కల్గించాలి
• వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి



వైద్యాధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ ఆదర్శ సురభి

నవతెలంగాణ-వనపర్తి రూరల్

ప్రైవేట్ ఆస్పత్రుల్లో కాకుండా ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే ప్రసవాలు అత్యధికంగా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి వైద్యాధికారులకు సూచించారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల మెడికల్ ఆఫీసర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలు ప్రసవాల కోసం ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లి వేలకు వేలు డబ్బులు వృధా చేసుకుంటున్నారని దీంతో వారి ఆర్థిక పరిస్థితులు దెబ్బతింటున్నాయన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల అధికారులు వారి పరిధిలోని ప్రతి గర్భిణీతో మాట్లాడుతూ వారికి ప్రభుత్వ ఆసుపత్రులపై అవగాహన, నమ్మకం కల్పించాలని సూచించారు. ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లే ప్రతి వందమంది గర్భిణుల్లో 75 శాతం మందికి సిజరిన్ చేస్తున్నారన్నారు. అదే ప్రభుత్వ ఆసుపత్రిలో 40 శాతం ప్రసవాలు సిజేరియన్ ద్వారా జరుగుతున్నాయని దీనిని మరింత తగ్గించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో కాకుండా ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసవాలు జరిపించేందుకు కృషి చేయాలని సూచించారు. ఏఎంసీల సంఖ్య పెంచాలని, ప్రతి గర్భిణి వివరాలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏఎన్సీ నమోదు చేయించి ప్రసవం తేదీ అంచనా వేసి నమోదు చేయాలని అన్నారు. గర్భిణులకు ఎప్పటికప్పుడు పరీక్షలు చేస్తూ రక్తహీనత లేకుండా వైద్యం అందించాలన్నారు. ప్రతి పీఎస్‌సీలో అన్ని రిజిస్టర్లు నిర్ణీత ప్రొఫార్మాలో ఉండాలని ఆదేశించారు. గర్భిణులకు ప్రభుత్వ డాక్టర్లపై నమ్మకం కల్పించాలని అందుకు ఆశ వర్కర్లు ఏఎన్ఎంలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలని, ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 వరకు విధుల్లో ఉండాలని ఆదేశించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా కట్టు దిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. జ్వరంతో వచ్చే రోగులకు రక్త పరీక్షలు నిర్వహించి ఎక్కడైనా డెంగ్యూ, చికున్ గున్యా ,మలేరియా వంటివి వస్తే వెంటనే నియంత్రణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి జయచంద్ర మోహన్ ప్రోగ్రాం ఆఫీసర్లు ,మెడికల్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల్లో మౌలిక వసతులు కల్పించాలి

అంగన్‌వాడీ కేంద్రాల్లో తాగునీరు, మరుగుదొడ్లు వంటి కనీస మౌలిక వసతులు ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి సంబంధిత అధికారులకు ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో అంగన్వాడీ కేంద్రాల్లో మౌలిక వసతుల ఏర్పాట్లపై జిల్లా సంక్షేమ , పంచాయతీరాజ్ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో ఎక్కడెక్కడ మరుగుదొడ్లు , తాగునీటి వసతి అవసరం ఉందో గుర్తించి వేగంగా నిర్మాణాలు ప్రారంభించాలని పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. 154 అంగన్‌వాడీ కేంద్రాల్లో మరుగుదొడ్లు, 50 కేంద్రాల్లో తాగునీటి వసతి, 10 కేంద్రాలను అప్ గ్రేడేషన్ చేయాల్సిన అవసరం ఉందని జిల్లా సంక్షేమ శాఖ అధికారి వివరించారు. ఆయా కేంద్రాలలో వెంటనే పనులు ప్రారంభించాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని ప్రభుత్వ బడుల్లో కొనసాగుతున్న అమ్మ ఆదర్శ పాఠశాల పనులను వారం లోపు పూర్తిచేయాలని, పనులు నాణ్యవంతంగా ఉండాలని పంచాయతీరాజ్ అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీబాయి, పంచాయతీరాజ్ కార్యనిర్వాహక ఇంజనీర్ మల్లయ్య, సీడీపీవోలు, సూపర్‌వైజర్లు, ఇంజనీరింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసేవలో స్థానిక ప్రజాప్రతినిధుల పాత్ర కీలకం

• దేవరకద్ర ఎమ్మెల్యే జీఎంఆర్
• ఎంపీటీసీ సభ్యులకు ఘన సన్మానం



ఎంపీపీ దంపతులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

నవతెలంగాణ-మదనాపురం

ప్రజల సేవలో స్థానిక ప్రజాప్రతినిధుల పాత్ర కీలకమని దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి అన్నారు. మండల ప్రాదేశిక సభ్యుల పదవీ కాలం మంగళవారం ముగియడంతో మదనాపురం మండలంలోని దంతనూర్ గ్రామ ఫంక్షన్ హాల్లో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై కాంగ్రెస్ నాయ కులతో కలిసి ఆయన ఎంపీటీసీ సభ్యులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఐదు సంవత్సరాలుగా ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామాలను అన్ని విధాలా అభివృద్ధి చేయడం అభినందనీయమన్నారు. ఎంపీపీ జన్ను పద్మావతి వెంకట్ నారాయణ మండలంలోని 17గ్రామాల అభివృద్ధికి ఎంతో ఎంతో కృషి చేసిందని కొనియాడారు. గత 35సంవత్సరాలుగా రాజకీయాల్లో ఉంటూ గ్రామ స్థాయి నుంచి మండల స్థాయి వరకు పద వులను పొందడం చాలా సంతోషమన్నారు. వారికి అందరి ఆశీర్వాదాలు ఎప్పటికీ ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో తహసీల్దార్ అబ్రహం లింకన్, సీనియర్ అసిస్టెంట్ రాజేశ్వరి, ఆయా గ్రామాల మాజీ ఎంపిటిసిలు కురుమన్న, శారద, లక్ష్మి నారాయణ, మండల అధ్యక్షుడు గజ్జల నాగన్న ప్రధాన కార్యదర్శి జగదీష్, ఉపాధ్యక్షులు వడ్డే కృష్ణ, నాయకులు నాగన్నయాదవ్, గోపిస్వామి, రవీందర్‌రెడ్డి, విజయ్, తిరుపతిరెడ్డి, ఖాజామైనొద్దీన్, మహదేవన్‌గౌడ్, మహేందర్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

ఎంపీపీకి అభినందనల వెల్లువ

మదనాపురం మండల ఎంపీపీ జన్ను పద్మావతి వెంకట్ నారాయణ పదవీ కాలం ముగియడంతో ఆయా గ్రామాల నాయకులు, తహసీల్దార్ అబ్రహం లింకన్, ఎంఎవో పుష్ప, ఆయా శాఖల అధికారులు పద్మావతివెంకట్ నారాయణను సత్కరించి జ్ఞాపిక అందజేశారు. ఈ సందర్భంగా వారు మండల ప్రజలకు ఎంపీపీ చేసిన సేవలను కొనియాడారు.

మహిళా అభివృద్ధికి కృషి

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల అభివృద్ధికి కృషి చేస్తుందని దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి అన్నారు. మదనాపురం మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన మండల మహిళా సమాఖ్య భవనాన్ని మంగళవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. మహిళలు సంఘాల ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి ప్రభుత్వం రూపకల్పన చేస్తుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో ఇచ్చిన హామీలను నెరవేర్చి అండగా ఉంటామని వెల్లడించారు. మహిళా సంఘాలు కొనసాగేందుకు అధికారులు ఎప్పటికప్పుడు చొరవ తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏపీఎం కృష్ణవేణి, మాజీ ఎంపీపీ జన్ను పద్మావతివెంకట్ నారాయణ, మండల మహిళా అధ్యక్షురాలు రేణుక, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గజ్జల నాగన్న, ప్రధాన కార్యదర్శి జగదీష్, ఉపాధ్యక్షులు వడ్డే కృష్ణ, నాయకులు నాగన్న యాదవ్, గోపిస్వామి,రవీందర్ రెడ్డి, ఖాజా మైనొద్దీన్, మహదేవన్ గౌడ్, తిరుపతి రెడ్డి, రాజిరెడ్డి, చింతకుంట శేఖర్,నాగరాజు,ఆయా గ్రామాల మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, ఆయా సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై దృష్టి సారించాలి

• జెడ్పీ చైర్మన్ లోకనాథ్ రెడ్డి



ప్రజాప్రతినిధులను సన్మానిస్తున్న జెడ్పీ చైర్మన్, అధికారులు

నవతెలంగాణ - చిన్నంబావి

అధికారులు ప్రజా సమస్యలపై దృష్టి సారించాలని జెడ్పీ చైర్మన్ లోకనాథ్ రెడ్డి అన్నారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ టీ. సోమేశ్వరమ్మ అధ్యక్షతన మంగళవారం సర్వసభ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జడ్పీ చైర్మన్ లోక్ నాథ్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు అంశాలపై అధికారులతో కలిసి చర్చించారు. మిషన్ భగీరథ, వ్యవసాయ, విద్యాశాఖ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపీపీ సోమేశ్వరమ్మ మాట్లాడుతూ అధికారులు ప్రజల పట్ల వివక్షత చూపవద్దని నాయకులు విపక్షంలో ఉన్నా స్వపక్షంలో ఉన్నా ప్రతి ఒక్కరికి న్యాయం చేయాలన్నారు. ఎంపీటీసీలు తమ ఐదేళ్ల కాలంలో చేసిన సేవలను ఆమె కొనియాడయారు. రాబోయే రోజుల్లో మంచి స్థానంలో ఉండాలని పదవిలో ఉన్నా లేకున్నా ప్రజలకు సేవ చేయడమే లక్ష్యమని ఆమె అన్నారు. మండలంలోని సంబంధిత అధికారులు ప్రజల విన్నపాలు పట్టించుకోవడంలేదని ప్రతి ఒక్క అధికారి ప్రజా సమస్యలపై దృష్టి సాధించాలని ప్రజా సమస్యలను పరిష్కరించాలని అధికారులను జెడ్పీటీసీ కేసి.రెడ్డి. వెంకట్రావమ్మ కోరారు.

పలువురు మాజీ సర్పంచులు తమ బిల్లు ఇంకా పెండింగ్‌లోనే ఉ న్నాయని జెడ్పీ చైర్మన్ లోక్‌నాథ్‌రెడ్డి దృష్టికి తీసు కెళ్లారు. అనంతరం మండల ప్రజాప్రతినిధులను అధికారులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పుష్పవతి, ఎంపీడీవో రమణ రావు, ఎపీవో ధనుంజయ, ఎంఎవో రామస్వామి, వివిధ గ్రామాల కార్యదర్శులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు

'అర్హత కలిగిన ప్రతి జర్నలిస్టుకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలి'



నవతెలంగాణ-
మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

అర్హత కలిగిన ప్రతి జర్నలిస్టుకు ఇంటి స్థలంతో పాటు రెండు పడకల గదులు నిర్మించి ఇవ్వాలని, కార్పొరేట్ పాఠశాలలో సైతం జర్నలిస్టుల పిల్లలకు ఉచితంగా విద్యా బోధన అందించాలని టి డబ్ల్యూ జేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజశేఖర్, టి.కృష్ణ ,జిల్లా అధ్యక్షులు వాకిటి అశోక్ కుమార్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పరిపూర్ణం డిమాండ్ చేశారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ జనరల్ బాడీ సమావేశం సురవరం ప్రతాపరెడ్డి ప్రెస్ క్లబ్ లో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా మహాసభలు సమీపిస్తున్నందున సభ్యత్వ కార్యక్రమం తో పాటు అక్రిడేషన్ తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించామన్నారు.25 సంవత్సరాల నుంచి జర్నలిజంలో ఉంటూ కనీసం కుటుంబానికి భరోసా ఇవ్వలేకపోవడం ఆందోళన కలిగించే విషయమన్నారు. అందుకే రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టులకు ఒక ప్రత్యేక ప్యాకేజీని ఏర్పాటు చేసి దాని ద్వారా ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ప్రస్తుత సమాజంలో మీడియా ప్రాధాన్యతను చెప్పకుండా వారిని అణిచే ప్రయత్నం చేయడం చోద్యనీయమన్నారు. ఒక్కసారి పొలిటికల్ గా కౌన్సిలర్‌గా గెలిస్తేనే ఫార్చునర్ కారులో తిరిగే రోజులు ఇవి...40 సంవత్సరాలు జర్నలిస్టుగా ఉన్న జర్నలిస్టులకు 100 గజాల ఇండ్లు లేకపోవడం, పాలకుల పార దర్శతకు నిదర్శనమని అన్నారు. సమావేశంలో జంగి కాస్మోస్ బుల్ టెన్, ఆర్టిక్యూ న్యూస్ ఛానల్ చైర్మన్ రమాకాంత్ రెడ్డి , గోకులంరవి, వెంకటేష్ , యాదయ్య, ఎం.హరిప్రసాద్,శ్రీకాంత్, భాస్కర్ ఆంజ నేయులు, వెంకటయ్య, వంశీ, దిలీప్, ధనుంజయ, నాగరాజు, జగత్ ప్రకాష్, ప్రవీణ్, విజయ్ కుమార్, శివకుమార్, చందర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



నేడు కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా

నవతెలంగాణ- వీపనగండ్ల

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వికలాంగుల పెన్షన్ పెంపు హామీని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బుధవారం కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టనున్నట్లు ఎన్‌పీఆర్‌డీ జిల్లా అధ్యక్షుడు ప్రభుస్వామి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. వికలాంగులకు రూ. 6వేల పెన్షన్ , పురుష వికలాంగులకు ఆర్టీసి బస్సులో ఉచిత ప్రయాణం, డబల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణంలో 5 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కలెక్టర్ కార్యాలయం ఎదుట నిర్వహించనున్న ధర్నాకు జిల్లాలోని వికలాంగులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

లక్ష్యానికి అనుగుణంగా మొక్కలు నాటాలి



కూలీలు తీసిన గుంతలను పరిశీలన చేస్తున్న మండల ప్రత్యేకాధికారి

నవతెలంగాణ- వీపనగండ్ల

లక్ష్యానికి అనుగుణంగా మొక్కలు నాటాలని మండల ప్రత్యేకాధికారి సయ్యద్ సుల్తాన్ సిబ్బందికి సూచించారు. మంగళవారం ఆయన మండల పరిధిలోని రంగవరం, గోవర్ధనగిరి, వీపనగండ్ల ఎమ్మార్సీ కార్యాలయం, ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలను పరిశీలించారు. గోవర్ధనగిరిలో మొక్కలు నాటేందుకు కూలీలు తీసిన గుంతలను పరిశీలించి, ఎంతమంది కూలీలు వస్తున్నారు, ఎన్ని గుంతలు తీస్తున్నారని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం లక్ష్యానికి అనుగుణంగా మొక్కలు నాటేందుకు సిద్ధం చేసుకోవాలని సూచించారు. పాఠశాలలో, అంగన్‌వాడీ కేంద్రం, గ్రామపంచాయతీ కార్యాలంలో రికార్డులను పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. గ్రామాల్లో పారిశుధ్యం, తాగునీటి సమస్యలు తలెత్తకుండా ఎప్పటికప్పుడు పరిశీలిస్తుండాలని అధికారులకు సూచించారు. ఆయన వెంట ఏపీఓ శేఖర్‌గౌడ్, రంగవరం, గోవర్ధనగిరి, వీపనగండ్ల పంచాయతీ కార్యదర్శులు బాలశేషు, రాజు నాయక్, నరేష్, ఫీల్డ్ అసిస్టెంట్ బాలకృష్ణ తదితరులు ఉన్నారు.

జెడ్పీటీసీ, ఎంపీటీసీ సభ్యులకు ఘన సన్మానం



ఎంపీటీసీ, జెడ్పీటీసీలను సన్మానిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

నవతెలంగాణ- పాన్‌గల్

ఎంపీటీసీ సభ్యులు పదవీ కాలసం 4వ తేదీన ముగియ నుండడంతో మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో కోటేశ్వర్ అధ్యక్షతన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంఈవో లక్ష్మణ్ నాయక్ అధ్యక్షత వహించగా ఎంపీపీ శ్రీధర్ రెడ్డి, జెడ్పీటీసీ భాగ్యలక్ష్మి ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు జవాబు దారిగా పనిచేసినప్పుడు ప్రజల నుంచి మన్ననలు పొంద వచ్చున్నారు. అనంతరం ఎంపీటీసీ, జెడ్పీటీసీ సభ్యులను అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తాసీల్దార్ అశోక్, పశు వైద్య అధికారి శ్యాం, వివిధ శాఖ అధికారులు మాజీ సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుకు ఘనంగా స్వాగతం పలుకుదాం

• టీటీడీపీ రాష్ట్ర కార్యదర్శి రామన్ గౌడ్

నవతెలంగాణ-పెబ్బేరు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా నాలుగోసారి ప్రమాణస్వీకారం చేసిన అనంతరం హైదరాబాద్‌కు వస్తున్న టీడీపీ అధినాయకుడు నారా చంద్రబాబు నాయుడికి ఘన స్వాగతం పలుకుదామని టీ టీడీపీ రాష్ట్ర కార్యదర్శి రామన్‌గౌడ్ కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ బుధవారం మధ్యాహ్నం 12 గంటలకు హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ భవన్‌లో నిర్వహించనున్న స్వాగత కార్యక్రమానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేద్దామని కోరారు.

5న బహిరంగ వేలం పాట : ఎస్పీ

నవతెలంగాణ-నాగర్‌కర్నూల్ రూరల్



జిల్లా పాత ఎస్పీ ఆఫీసు దగ్గర ఉన్న చెట్లకు ఈనెల 5న బహిరంగ వేలం పాట నిర్వహించనున్నట్లు ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పాత ఎస్పీ ఆఫీస్ దగ్గర పెట్రోల్ బంక్‌ను నిర్మిస్తున్నారు. ఇందుకోసం అక్కడ ఉన్న వేప చెట్లు, టేకు చెట్లు, దేవదారి చెట్లను తొలగించామన్నారు. ఈ చెట్ల యొక్క విలువై న భాగాలను శుక్రవారం ఉదయం 10గంటలకు బహిరంగ వేలం పాట నిర్వహించి విక్రయించనున్నట్లు తెలిపారు. ఈ బహిరంగ వేలం పాటను ఏఆర్ డీఎస్పీ ఆధ్వర్యంలో నిర్వహిస్తారని, ఆసక్తి గలవారు ముం దుగానే ఏఆర్ డీఎస్పీని సంప్రదించి వేలం పాటలో పాల్గొని చెట్ల భాగాలను సొంతం చేసుకోవాలని ఎస్పీ జిల్లా ప్రజలను కోరారు.

ప్రైవేట్ స్కూల్ బస్సులను సీజ్ చేయండి

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి యం.తారా సింగ్ నాయక్


నవ తెలంగాణ-కందనూలు



జిల్లాలో అనుమతులు లేకుండా నడుస్తున్న ప్రైవేట్ స్కూల్ బస్సులను సీజ్ చేయాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రవాణా శాఖ అధికారి బాలుకి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మూడవత్ తారాసింగ్ నాయక్ మాట్లాడుతూ డ్రైవర్లకు సరైన అవగాహన లేక తక్కువ జీతాలకు పని కొచ్చే డ్రైవర్లను పెట్టుకుని ప్రైవేట్ స్కూల్ డ్రైవర్లు మద్యం సేవించి విద్యార్థుల ప్రాణాలను బలిగొంటున్నారు ఇతర రాష్ట్రాల నుంచి బస్సులు తక్కువ ధరలకు తీసుకొచ్చి పర్మిట్ లేని బస్సులను జిల్లాలో నడుపుతున్నారన్నారు. ప్రైవేట్ స్కూల్ బస్సులు నడిపే డ్రైవర్లకు అనుభవం, ఆరోగ్యంగా ఉండేవారితో పాటు స్కూల్ బస్సులకు తప్పనిసరిగా ఫిట్నెస్, ఇన్సూరెన్స్, పర్మిట్, డ్రైవర్‌కు డ్రైవింగ్ లైసెన్స్, ఫైర్ సర్టిఫికెట్, ఫస్ట్ ఎయిడ్‌లను క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. సీట్ల పరిమితికి కాకుండా విద్యార్థులను తరలిస్తే ప్రైవేటు స్కూల్ బస్సులను నిలిపివేసి అక్కడికక్కడే ఆందోళనలు నిర్వహిస్తాం చట్టాన్ని తుంగలో తొక్కేసి ఇష్టానుసారంగా విద్యార్థులను ఒకరి మీద ఒకరిని కూర్చోబెట్టి ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. జిల్లాలో నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న ప్రైవేటు స్కూల్ బస్‌లపై రవాణా శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహా కార్యదర్శి తేజ, నాయకులు గణేష్, మల్లేష్, రాము, తదితరులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ - వంగూరు



తెలంగాణ రాష్ట్రంలో ఎన్‌హెచ్ఎం పరిధిలో పనిచేస్తున్న కాంటిజెంట్ వర్కర్లు 700మంది పని చేస్తున్నామని మా సమస్యలను తీర్చాలని స్టేట్ కాంటిజెం ట్ ప్రెసిడెంట్ అక్కి అశోక్ గౌడ్ అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 24గంటలు పీహెచ్‌సీలో పనిచేస్తున్న కాంటిజెంట్ వర్కర్ల వయస్సు 61 దాటిన వారి కుటుంబ వారసులకు ఈ ఉద్యోగ అవకాశాన్ని కల్పించాల న్నారు. గత ప్రభుత్వంలో 510 జీవో నందు జీతాలు పెంచకుండా అసలు గుర్తింపు లేకుండా చాలా అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తు తం 510 జీవోలో కనీస వేతనం రూ.20వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గతంలో స్టేట్ జనరల్ సెక్రటరీ పాండయ్య, కోశాధికారి యాదయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ నాగార్జున, పల్లెన్న శ్రీనివాసులు, సయ్యద్ బేగం, పద్మ శ్యామల తదితరులు ఉన్నారు.

బీఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శిగా కే.రామకృష్ణ

నవతెలంగాణ-నాగర్‌కర్నూల్ రూరల్

బహుజన స్టూడెంట్స్ ఫెడరేషన్ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడిగా పని చేస్తున్న కే. రామకృష్ణను రాష్ట్ర కార్యదర్శిగా నియమిం చారు. బీఎస్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ బోరెల్లి సురేష్ మంగళవారం ఉస్మానియా యూనివ ర్సిటీ ఆర్ట్స్ కళాశాలలో రామకృష్ణకు రాష్ట్ర కార్యదర్శి బాధ్యతల నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కన్వీనర్ మాట్లాడుతూ విద్యార్థి ఉద్యమంలో భాగంగా నిరంతరం విద్యార్థుల సమస్యల పట్ల అలుపెరుగని పోరాటం చేయాలని ఆదేశించారు. అనంతరం రామకృష్ణ మాట్లాడుతూ బీఎస్ఎఫ్‌లో చేసిన విద్యార్థి ఉద్య మాలను గుర్తించి, రాష్ట్ర కార్యదర్శిగా నియమించినందుకు బీఎస్ఎఫ్ రాష్ట్ర కమిటీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే పెండింగ్‌లో ఉన్న పేద విద్యార్థుల స్కాలర్‌షిప్స్ సమస్యల పట్ల, ఫీజ్ రియంబర్స్ మెంట్ సమస్యలు అమలయ్యే వరకు విద్యార్థి ఉద్యమాలు రాష్ట్రవ్యాప్తంగా కొనసాగిస్తామన్నారు.

డీలక్స్ బస్సులో ప్రయాణికులకు బంపర్ ఆఫర్

- నాగర్‌కర్నూల్ డీఎం టి.దేవరాజు

నవతెలంగాణ-కందనూలు

జూలై 1 నుండి టీజీఎస్ఆర్టీసీ డీలక్స్ బస్సులలో ప్రయాణించే ప్రయాణికుల కోసం గిఫ్ట్ స్కీం ప్రవేశపెట్టామని నాగర్‌కర్నూల్ డీఎం టి.దేవరాజు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నాగర్‌కర్నూలు నుండి హైదరాబాద్, హైదరాబాదు నుండి నాగర్‌కర్నూల్ రూట్లలో ప్రయాణించే ప్రయాణికులు తమ టికెట్ వెనకాల తమ పేరు, ఫోన్ నెంబర్, అడ్రస్ వ్రాసి డ్రైవర్ వెనకాల ఉన్న లక్కీ డ్రా బాక్స్‌లో వేయగలరు. ఈ డ్రా బాక్సులను నెలలో రెండుసార్లు అనగా ప్రతి నెల 16వ తేదీ, 30/31వ తేదీలలో లక్కీ డ్రా మహబూబ్‌నగర్ రీజనల్ మేనేజర్ ఆధ్వర్యంలో తీస్తామని, అందులో ముగ్గురు ప్రయాణికులకు బహు మతులు అందజేస్తామని తెలిపారు. కావున ప్రయాణికులు డీలక్స్ బస్సులోనే ప్రయాణించి బహుమతి తీసుకొనగలరని, ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాని ఆయన కోరారు.

బైకు అదుపుతప్పి వ్యక్తి మృతి

నవతెలంగాణ-ఉప్పునుంతల



బైక్ అదుపుతప్పి వ్యక్తి మృతి చెందిన సంఘటన సోమవారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బికే.తిరుమలాపూర్ గ్రామానికి చెందిన మృతు డు రవికుమార్ (25) ఉప్పునుంతల కేంద్రంలోని తన మేనమామ అయిన ఎల్కచేను అంజి వద్దకు వచ్చి తిరుగు ప్రయాణంలో అచ్చంపేట కు వెళ్తూ ఉప్పునుంతల మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాల సమీపంలో బైక్ టీఎస్ 31 బి 8813 నెంబర్ గల వాహనం పైనుంచి అదుపు తప్పి గుంతలో పడి అక్కడికక్కడే మృతిచెండినట్లు పోలీసులు తెలిపారు.ఉదయం బాటచారులు చూసి స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు సంఘటన స్థలానికి చేరుకొని కుటుంబ సభ్యులకు సమాచారం అందించి పంచనామా నిర్వహించి మృతుని తల్లి ఫిర్యాదు మేరకు కేసునమోదు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ లెనిన్ తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
బుధవారం | జూలై 03, 2024 | www.navatelangana.com

డీఈఓ, ఎంఈఓలపైన చర్య తీసుకోవాలి

నవతెలంగాణ-తాడూరు



మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్ ప్రారంభోత్సవానికి విద్య యజమాన కమిటీకి చైర్మన్లు కనీసం ప్రారంభోత్సవానికి ఆహ్వానం అందలేదు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కురుమూర్తి, అల్లాపూర్ ఎంపీటీసీ కరుణాకర్, నాయకులు గడ్డం జంగయ్య, ఎర్రల రాజు, భీమయ్య, రమేష్, నాయకులు మాట్లాడు తూ మండల కేంద్రంలో జడ్పీ హై స్కూల్ ఎంజేఆర్ ట్రస్ట్ అధినేత మాజీ శాసనసభ్యులు మర్రి జనార్దన్ రెడ్డి స్కూల్ నిర్మించారు. దీనికి ప్రారంభోత్సవానికి అతని పిలవకుండా అవమానించడంతోపాటు విద్యా కమిటీ చైర్మన్ విద్యా కమిటీకి ఎలాంటి సమాచారం ఇవ్వలేదని వారు మండిపడ్డారు. రాజకీయ నాయకులు సమాచారం ఇవ్వకపోయినా కనీసం అధికారులైన విద్యా కమిటీకి ఆహ్వానం పంపాల్సిన అవసరం ఉన్న పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు రాజకీయ ఒత్తిడికి డీఈఓ, ఎంఈఓలపై చర్య తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎర్రోళ్ల బాల్‌రాజ్, మారేడు ప్రసాద్, మంచాల రమేష్, బీఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

విద్యా, వైద్యానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత

- రాష్ట్ర గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క
- విద్యార్థులకు జ్ఞానంతో కూడిన విద్యను అందించాలి

నవతెలంగాణ-అచ్చంపేట

విద్య వైద్యానికి మా ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని, విద్యార్థులకు జ్ఞానంతో కూడిన విద్యను అందించాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి దాసరి అనసూయ సూచించారు. అమ్రాబాద్ మండలం తెలుగుపల్లి గ్రామంలో రూ.3.50 కోట్ల వ్యయంతో నిర్మించిన కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయ నూతన భవనాన్ని మంత్రి దనసరి అనసూయ సీతక్క, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. కస్తూరిబా పేరిట అందమైన అత్యధునాతన విద్యాలయంగా నల్లమల్ల ప్రాంతంలోని తెలుగుపల్లి కేజీబీవీ నిలిచిందన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ఉన్నారని అనడానికి ఈ దేశాన్ని ఏలింది ఇందిరమ్మ ఈ దేశంలో మొదటి రాష్ట్రపతిగా కూడా మహిళ, ఇప్పుడు కూడా ఒక ఆదివాసి మహిళ దేశానికి రాష్ట్రపతిగా ఉన్నారు. మరి విమానాలను గాని మిలిటరీలో గాని విద్యాలయాల్లో గాని ఎక్కడైనా కూడా ప్రతి చోట మహిళలు ముందంజలోకి వస్తున్నారు. దీనికి కారణం ఒకప్పటి మధ్యనాటి యుగంలో మన సంస్కృతి ఆడవాళ్లకు స్కూలు వద్దు ఆడవాళ్ళు బయటికి రావద్దని దురాచారాల మీద పోరాటం చేసిన మహనీయుడి భార్యగా మహనీయుడు జ్యోతిరావు పూలే మనమందరికి తెలుసు జ్యోతిరావు పూలే వారి సతీమణి సావిత్రిబాయి పూలే ఆమె మనకు ఎడ్యుకేషన్ ఇవ్వడం కోసం ప్రారంభించిన



స్కూల్‌లో విద్యా బోధిస్తే ఆడవాళ్లకి ఎందుకు విద్యా చెప్పిన ఆడవాళ్లకు ఎందుకు స్కూల్లు పెట్టిన, ఆ రోజు ప్రయత్నం చేయకుండా ఉంటే ఈరోజు ఇక్కడ ఆడవాళ్ళం కూర్చునే వాళ్ళం కాదన్నారు. నల్లమల్ల బిడ్డ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని, ఈ ప్రాంత అభివృద్ధికి ముఖ్యమంత్రి ఎంతో కృషి చేస్తున్నారని మంత్రి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ తోడ్పాటుతో విద్యార్థులు ఉన్నతమైన చదువులు చదివి ఉన్నతంగా ఎదగాలని, కేజీబీవీ నిర్మాణానికి కృషిచేసిన ఇంజనీరింగ్, విద్యాశాఖ అధికారులు, కాంట్రాక్టర్‌కు అభినందనలు తెలిపారు. పాఠశాల ఆవరణను అందంగా తీర్చిదిద్దేందుకు అధికారులకు ఆదేశాలు జారీచేశారని, పాఠశాలను విద్యార్థులు, ఉపాధ్యాయులు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు సంస్కారంతో కూడిన విద్యను అందించాలని సూచించారు. చదువుకుంటేనే సమాజంలో మంచి గుర్తింపు ఉంటుందని, ఇప్పుడు సమాజంలో ప్రైవేటు ప్రభుత్వ రంగ ఉద్యోగాల్లో అధిక కాంపిటేషన్ ఉందని, అందుకు జ్ఞానవంతమైన విద్యను అవలంబించాలని కోరారు. అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ అప్పటి ప్రధాన మన్మోహన్ సింగ్ హయాంలో మహిళలు విద్యను పెంపొందించేందుకు దేశవ్యాప్తంగా కేజీబీవీలను ఏర్పాటు చేశారన్నారు. కేజీబీవీ ప్రత్యేక అధికారి శారద మాట్లాడుతూ 2017 నుండి ఇప్పటివరకు ప్రతి సంవత్సరం 10వ తరగతిలో 100శాతం ఉత్తీర్ణత సాధిస్తుందన్నారు. విద్యార్థులకు మంచి భోజనం అందిస్తున్నామన్నారు. కేజీబీవీకి మిషన్ భగీర నీటి సరఫరాను కల్పించాలని, భవనం చుట్టూ కాంపౌండ్ వాల్, సీసీ రోడ్డు నిర్మాణం, గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. అందుకు ఎమ్మెల్యే, మంత్రి సీతక్క సానుకూలంగా స్పందించి అన్ని వసతులు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం విద్యార్థులకు ఏకరు దుస్తులు, పాఠ్యపుస్తకాలను అందజేశారు. పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో రాష్ట్ర శాప్ చైర్మన్ శివసేనారెడ్డి, జడ్పీటీసీ డాక్టర్ అనురాధ, డీఈఓ గోవింద రాజులు, ఉపాధ్యాయులు, అధికారులు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మహిళలందరికీ ప్రభుత్వం చేయూత : మంత్రి సీతక్క

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ప్రజా ప్రభుత్వంలో మహిళలందరికీ కూడా ఒక నూతన ఉత్సాహాన్ని, ఉత్తేజాన్ని, ఉపాధిని ఆర్థిక ప్రగతిని ఇవ్వాలని లక్ష్యంతోటి ఈ నల్లమలలో పుట్టినటువంటి మీ బిడ్డ సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర గ్రామీణాభివృద్ధి పంచాయతీరాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. మంగళవారం అచ్చంపేట పట్టణంలోని ఏఆర్‌సీ గార్డెన్‌లో అచ్చంపేట నియోజకవర్గ పరిధిలోని అచ్చంపేట, అమరాబాద్, లింగాల, బల్మూర్, ఉప్పునుంతల, వంగూర్, పదరా, చారకొండ మండలాల పరిధిలోని 514 మహిళా సంఘాలకు రూ.50కోట్ల 10లక్షల రుణాలను మండలాల వారీగా చెక్కులను ఎమ్మెల్యే వంశీకృష్ణతో కలిసి మంత్రి సీతక్క అందజేశారు. ఈ కార్యక్రమంలో పీడీ డీఆర్డీఏ చిన్న ఓబులేసు, జడ్పీటీసీ డాక్టర్ అనురాధ, డీఆర్డీఏ అధికారులు పాల్గొన్నారు.

అధికారుల తప్పిదం.. రుణమాఫీకి నోచుకోని రైతులు..?

పంట రుణాలు తీసుకున్న రైతులకు ఒకేసారి రెండు లక్షలు రుణమాఫీ చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించింది. వచ్చే నెలలో దీని అమలు చేయడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రివర్గ సమావేశంలో విధివిధానాలు ఖరారు చేశారు. అంతా బాగానే ఉన్నప్పటికీ అమ్రాబాద్ మండలంలో ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం నుంచి 1824 మంది రైతులు పంట రుణాలు తీసుకున్నారు. వివిధ కారణాలు చూపిస్తూ అధికారులు రుణమాఫీకి సంబంధించిన వివరాలను ఆన్ లైన్‌లో ప్రభుత్వానికి నివేదికలు పంపించలేదు. వచ్చే నెలలో ప్రభుత్వము రుణమాఫీ అమలు చేయడం జరుగుతుంది. పైన పేర్కొన్న రైతులకు వర్తించకపోవడంతో తీవ్రంగా నష్టపోవడం జరుగుతుంది.

దీని దృష్టిలో పెట్టు కొని పదరా జడ్పీటీసీ సభ్యుడు రాంబాబు నాయక్ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కకు, ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణకు వినతిపత్రం



ఇచ్చారు. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి రైతులకు రుణమాఫీ వర్తించే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

గ్రామాల అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయం : మంత్రి

- నూతన తహసీల్దార్ భవనం ప్రారంభం

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

రాష్ట్రంలోని అన్ని గ్రామపంచాయతీలు అభివృద్ధి చెందిన వాడే నిజమైన అభివృద్ధి అని ఎక్సైజ్, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మంత్రి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ గత ప్రభుత్వం నేను పంచాయతీరాజ్ మంత్రిగా ఉన్నప్పుడు ఏ మండలానికి ఇవన్నీ ఏ మండలానికి ఇవ్వని పనులను ఈ మండలానికి ఇచ్చానని, రూర్బన్ రూ.30కోట్లు మంజూరు చేస్తే అవి ఇంకా మిగిలిపోయాయని, గత ప్రభుత్వం ఈ మండలంపై వివక్ష చూపడం వల్లే ఈ నిధులు తిరిగి వెళ్ళిపోయన్నారు. అధికారులు గ్రామంలోని ప్రజలు పనుల కోసం ప్రజలను గౌరవిస్తూ పనులు చేయాలని వాటికి రసీదులు కూడా ఇవ్వాలని అలాగే పర్యవేక్షణ లేని పనులు అధికారులు చేయరాదని ఆయన అధికారులకు సూచించారు. అనంతరం మండల కేంద్రంలో ఎస్ఎఫ్ నిధులు రూ.1.75 లక్షలతో నూతనంగా నిర్మించిన తహసీల్దార్ భవనాన్ని మంగళవారం మంత్రి ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్,



జడ్పీటీసీ మేకల గౌరమ్మ చంద్రయ్య యాదవ్, ఎంపీటీసీలు రవికుమార్, ఆంజనేయులు రామచంద్రయ్య, ప్రతాపరెడ్డి, మాజీ ఎంపీటీసీలు దండు నరసింహ, బద్య నాయక్, మాజీ సర్పంచులు వెంకటేశ్వర రెడ్డి, సత్యం, చిన్నయ్య, విష్ణువర్ధన్ రెడ్డి, సర్పంచ్ డాక్టర్ కురుమూర్తి, రామ్‌లాల్ నాయక్, కురుమయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గోపాల్ రావు, మేకల చంద్రయ్య, అధికారులు, తహసీల్దార్ యూసుఫ్ అలీ, ఎంపీడీవో నాగేంద్రం పాల్గొన్నారు.

వీధి కుక్కల దాడిలో జింక మృతి

నవతెలంగాణ-అచ్చంపేట



అటవీ ప్రాంతం నుంచి తప్పిపోయి జన అరణంలోకి వచ్చిన చుక్కల జింకను వీధి కుక్కలు వేటాడి చంపిన సంఘటన పట్టణంలో చోటుచేసుకుంది. పట్టణంలోని శివ సాయి నగర్ ఉదయం చుక్కల జింక వచ్చింది. వీధి కుక్కలు వేటాడి చంపాయి స్థానికులు ఫారెస్ట్ అధికారులకు సమాచారం ఇచ్చారు. మృతి చెందిన జింకను తీసుకెళ్లి ఫారెస్ట్ సిబ్బంది ఖననం చేశారు.

బాధితురాలి పిల్లలకు ఉన్నత చదువును అందించాలి

- ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి తరుణ్



పెంట్లవెల్లి : మొల్లచింతలపల్లి గ్రామంలో గత కొన్ని రోజులుగా హత్య ప్రయత్నానికి పాల్పడ్డ చెంచు మహిళా కుటుంబాన్ని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి తరుణ్ వారిని పరామర్శించారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో తరుణ్ మాట్లాడుతూ బాధితురాలి పిల్లలను ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలో చేర్పిం చి వారి పిల్లలకు ఉన్నత చదువునందియాలని వారి చదువు బాధ్యతలను పూర్తి గా ప్రభుత్వమే భరించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే బాధి తురాలికి రూ.25లక్షల ఎక్స్ గ్రేషియా అందియాలన్నారు. మరోసారి ఇలాంటి సంఘటన జరగకుండా నిందితులను కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు పాల్గొన్నారు.

దేశ రక్షకునికి ఘనంగా పదవి విరమణ వీడ్కోలు

వెల్దండ : దేశ రక్షణలో గత 15 ఏళ్లుగా విధినిర్వహణలో సైనికులుగా పని చేసే పదవి విరమణ పొందిన మండల కేంద్రానికి చెందిన రంగరాతి తిరుపతయ్యకు మంగళవారం మండల గ్రామ ప్రజలు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా సైనిక సంక్షేమ సంఘం, గ్రామస్తుల ఆధ్వర్యంలో డీజే ఏర్పాటు చేసి గ్రామంలోని పురవీధుల మీదుగా గాలి నిర్వహించి పదవి విరమణ పొందిన జవాన్ తిరుపతయ్యకు ఘనంగా వీడ్కోలు పలికారు. అనంతరం ఆకృతి గార్డెన్‌లో సమావేశంలో పలువురు నాయకులు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో వెల్దండ మాజీ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, నాయకులు శేఖర్ రెడ్డి, చిందం కృష్ణయ్య, బచ్చు రామకృష్ణ, విజయేందర్ రెడ్డి, తిరుపతయ్య కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు రూ.25లక్షల పరిహారమివ్వాలి

- తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు మూడవత్ ధర్మ నాయక్

నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

కొల్లాపూర్ మండలం కేఎల్ఐ గెస్ట్ హౌస్‌లో మంగళవారం డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బి.శివ వర్మ అధ్యక్షతన ప్రజా సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మూడవత్ ధర్మనాయక్ పాల్గొన్నారు. రౌండ్ టేబుల్ సమావేశం అనంతరం మొల్లచింతలపల్లి చెంచు మహిళ, మృతుడు నాగన్నపై జరిగిన దాడి దౌర్జన్యాలపై సమగ్ర విచారణ జరిపించాలని ప్రజా సంఘాల ఐక్యవేదిక బృందం చెంచుపెంటను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెంచులపైన జరిగిన అఘాయిత్యాలను చూస్తుంటే సభ్య సమాజం తలదించుకునే విధంగా వ్యవహరించడం సిగ్గుచేటన్నారు. ఒక మహిళ అని చూడకుండా ప్రైవేటు భాగాలపై దాడి చేసిన దుండకులను, దాడికి సహకరించిన వారిని కఠినంగా శిక్షించాలన్నారు. కొంతమంది పైనే కేసులు పెట్టి ఇతరుల పైన కేసులు పెట్టకుండా పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరైన పద్ధతి కాదన్నారు.ఈ ఘటన పైన, నాగన్న



హత్యపైన సిట్టింగ్ జడ్జితో సమగ్ర దర్యాప్తు జరిపించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అడవిలో ఉన్న వన్యప్రాణుల నుండి చెంచులకు ప్రమాదం పొంచి ఉందని ఊర్లలోకి ఉంచడానికి చెంచులను తరలిస్తే ఊర్లో ఉన్న మానవ మృగాలు బక్షిస్తుంటే కూడా పోలీస్ యంత్రాంగం ప్రభుత్వం నిమ్మకి నీరెత్తినట్టుగా వ్యవహరిస్తుందన్నారు. ఇలాంటి సమాజంలో చెంచులు ఎలా బతకాలో దిక్కుతోచని స్థితిలో వారు ఉన్నారని, ఆ గ్రామంలో ఈ ఘటనపైన సాక్షాధారాలు గాని చెప్పినచో ఈశ్వరమ్మకు పట్టిన గతే మీకు పడుతుందని వారిని భయభ్రాంతులకు గురి చేస్తుంటే ప్రభుత్వం, పోలీసు యంత్రాంగం పట్టించుకోకుండా ఆ గ్రామంలో ఇంత జరుగుతున్నా పోలీస్ పికెటింగ్ పెట్టకుండా ఉండడమంటే పోలీసులు, ప్రభుత్వమే సహకరిస్తున్నట్టుగా అనుమానాలకు తావు ఇస్తున్నాయన్నారు. ఇప్పటికైనా ఆ గ్రామంలో చెంచులకు ధైర్యం ఇచ్చే విధంగా పోలీస్ పికెటింగ్ పెట్టి అక్కడ ఎలాంటి అగైతాలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా చెంచులకు విద్య, వైద్యం సరైన గుర్తింపు కార్డులు జారీచేసి అదేవిధంగా ఒక్కొక్క కుటుంబానికి మూడు ఎకరాల సాగు భూమినీ కేటాయించి వారికి అండగా ప్రభుత్వం ఉండాలని కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి.నరసింహ, గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి మూడవత్ శంకర్ నాయక్, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బి.బాలపీరు, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎం.దశరథం, ఆవాజ్ సంఘం జిల్లా కన్వీనర్ ఎండి. సలీం, డీవైఎఫ్ఐ జిల్లా నాయకులు జల్లాపురం సురేందర్, బంకల సతీష్, కిరణ్, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు బత్తిని రాజు, జిల్లా నాయకులు సంజీవ్, కార్తీక్, ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు తరుణ్, ఏ.శివకుమార్ పాల్గొన్నారు.

అంపశయ్యపై ఆదివాసులు

- ఆదివాసుల జీవితాలతో చెలగాటం
- ప్రశ్నిస్తే పరలోకానికే..
- భయం గుప్పిట్లో చెంచు గిరిజనులు

అటవీ ఉత్పత్తులపై ఆధారపడి జీవనం సాగించే నిరాక్షరాష్యులైన అమాయక చెంచులతో ప్రభుత్వాలు చెలగాటమాడుతున్నాయి. పునరావాసం పేరుతో అడవి గడప దాటించి జనారణ్యంలోకి మార్చారు. అడవి మృగాలతో స్వేచ్ఛగా జీవనం సాగించిన చెంచులు మానవ మృగాలతో ఏగలేకపోతున్నారు. చెంచుల భూముల కోసం దళారులు చెంచులను భయపెట్టడం.. ప్రశ్నిస్తే హతమార్చడం.. ఆ తర్వాత వారే వారి అంత్యక్రియలు చేయడం పరిపాటిగా మారింది. అంతేకాకుండా మాట వినని మహిళలను బలవంతంగా లొంగదీసుకొని లైంగిక దాడులకు పాల్పడడం, ఎదురు తిరిగితే వారిపై సభ్యసమాజం తలదించుకునేలా మర్మాంగాలపై కారం చల్లి విచక్షణా రహితంగా దాడులు చేయడం పరిపాటిగా మారింది. వీటిని నివారించి చెంచులకు అండగా ఉండాల్సిన పోలీసులు, అధికారులు ప్రేక్షక పాత్ర వహించడం కొసమెరుపు. బతుకుపై ఆశలు సన్నగిల్లి ఆపన్న హస్తం కోసం ఎదురు చూస్తున్నారు చెంచులు. నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలంలోని చెంచులపై వరుసగా జరుగుతున్న ఆకృత్యాలపై 'నవతెలంగాణ' అందిస్తోన్న ప్రత్యేక కథనం.

నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

కొల్లాపూర్ మండలంలో 2003-04 మధ్య కాలంలో 24 చెంచు పెంటలు, వాటి పరిధిలో దాదాపు 350 కుటుంబాలు ఉండేవి. వీరంతా అటవీ ఉత్పత్తులైన నన్నారి గడ్డలు, కానుగ విత్తనాలు, ముష్టి గింజలు, చిల్ల గింజలు, చింతపండు, తేనే, ఎలక్కాయలు, ఈతపండ్లు, మాడపాకులు, వెదురు బియ్యం, అటవీ ఫలాలు ఇలా రకరకాల అటవీ ఉత్పత్తులు సేకరించి వీటిని గిరిజన స్టోర్లలో గానీ, ఇతరులకు గానీ విక్రయించి వాటి ద్వారా వచ్చే ఆదాయంతో బియ్యం, నిత్యావసర సరుకులు కొనుగోలు చేసి జీవనం సాగించేవారు. కొన్ని సందర్భాల్లో అటవీ ఫలాలను ఆహారంగా తీసుకుని ప్రశాంత జీవనం గడిపేవారు. పాతికేళ్ల క్రితం అంటే 2003-04 సమయంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా నల్లమల అటవీ ప్రాంతాల్లో మావోయిస్టుల ప్రాబల్యం అధికంగా ఉండేది. చెంచులు మావోయిస్టులకు అన్నం పెడుతున్నారని, అన్నలకు చెంచులు సహకరిస్తున్నారనే నెపంతో పోలీసులు, అటవీ శాఖ అధికారులు పాతికేళ్ల క్రితం నల్లమల అటవీ ప్రాంతం టైగర్ జోన్‌గా ప్రకటించారని 24 చెంచుపెంటలు, దాదాపు 350కుటుంబాలను పునరావాసం పేరుతో ఇతర జనావాసాలు ఉన్న ప్రాంతాలకు తరలించారు. చెంచు పెంటలను తరలించే సమయంలో ఒక్కో కుటుంబానికి రెండెకరాల భూమి, ఇళ్ల నిర్మించి ఇస్తామని అప్పటి ప్రభుత్వం హామి ఇచ్చింది. పోలీసులు కూడా మాయమాటలు చెప్పి చెంచు పెంటలను అక్కడి నుంచి ఖాళీ చేయించారు. కొల్లాపూర్ మండలంలోని కృష్ణా తీరానికి సమీపంలోని నార్లాపూర్ 100 కుటుంబలు, మేదర్ బండ 4, అమరగిరికి 70 కుటుంబాలు, ఎల్లూరు గ్రామానికి 30 కుటుంబాలను, మొలచింతలపల్లి గ్రామానికి 100 కుటుంబలను తరలించా రు. మరి కొన్ని చెంచు కుటుంబాలను పెద్దకొత్తపల్లి మండలం మరికల్ గ్రామానికి 20 కుటుంబలు, మారెడుమన్‌దిన్నే గ్రామానికి 30 తరలించారు. మొలచింతలపల్లిలో ఉండే 100 మంది చెంచులకు ఐటీడీఏ 24 ఎకరాల భూమిని కొనుగోలు చేసి ఇచ్చింది. కానీ ఆ భూమిని నేటికీ చెంచుల పేరిట రిజిస్ట్రేషన్ చేయలేదు. 18ఎకరాల భూమి మాత్రమే రికార్డులో ఉన్నట్లు సమాచారం. అలాగే అమరగిరిలో కేవలం 5ఎకరాలు మాత్రమే ఇచ్చింది. మిగతా భూమి నేటికీ ఇవ్వలేదు. కానీ ప్రభుత్వం వారికి ఎలాంటి నివాసం ఏర్పాటు చేయలేదు. చేసేదిలేక చెంచులు గుడిసెలు వేసుకుని నివాసం ఉండగా (ఆర్డీటీ) 'రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్' ఇతర స్వచ్ఛంద సంస్థలు చెంచులకు ఇళ్లు కట్టించాయి. మరికొందరికి కట్టించాల్సి ఉంది.



ప్రేక్షక పాత్రలో పోలీసులు, ఐటీడీఏ..!

మండలంలోని మొలచింతలపల్లి, అమరగిరి గ్రామాల్లో చెంచులపై ఆకృత్యాలు జరుగుతున్నా అటు పోలీసులు, ఇటు ఐటీడీఏ అధికారులు ప్రేక్షకపాత్ర వహిం చడం దురదృష్టకరం. చెంచుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఐటీడీఏ చెంచు లను విస్మరించడం ప్రభుత్వాలు, అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం. ఈ గ్రామాల్లో ని చెంచులను దళారులు మద్యానికి బానిసలను చేసి చెంచు మహిళలపై అఘయి త్యాలకు పాల్పడుతున్నారు. ఇక్కడ నచ్చిన చెంచు మహిళలపై దళారులు లైంగిక దాడులకు పాల్పడినా, వారిపై అత్యంత కర్కశంగా వ్యవహరించి కోరికలు తీర్చుకు న్నా అడిగే నాధుడే లేకపోవడం ఆదివాసుల దౌర్భాగ్యం. చెంచుల పొలాల్లో వారినే కూలీలుగా వారితో వెట్టిచాకిరీ చేయించుకోవడం, చెంచుల భూములు కబ్జా చేయ డం వంటివి నిత్యకృత్యంగా మారాయి. జిల్లా ఉన్నతాధికారులు స్పందించి చెంచులపై జరుగుతున్న ఆకృత్యాలను నివారించి చెంచుల బతుకులకు భరోసా, భద్రత కల్పించి, వారి పొలాలు వారికి అప్పగించి నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని చెంచులు, ప్రజా సంఘాల నాయకులు కోరుతున్నారు.

చెంచులపై దళారుల ఆకృత్యాలు..

మొలచింతలపల్లి, అమరగిరి గ్రామాల్లో చెంచులపై దళారులు ఆకృత్యాలకు పాల్పడుతున్నారు. మొలచింతలపల్లిలో చెంచులకు ప్రభుత్వం ఇచ్చిన 24ఎకరాల్లో 18ఎకరాలు మాత్రమే రికార్డులో ఉన్నట్లు సమాచారం. మిగతా భూమిని దళారులు ఆక్రమించారన్న ఆరోపణలున్నాయి. మొదటి నుంచీ గ్రామానికి చెందిన బండి వెంకటేశ్వర్లు, బండి శివుడుతో పాటు మరికొందరు దళారులు అధికారులు, రాజకీయ నేతల అండదండలు చూసుకుని చెంచుల పొలాలు బలవంతంగా ఆక్రమించుకునే కుట్రలకు పాల్పడుతూ వచ్చారు. 20రోజుల క్రితం కాట్రాజు ఈశ్వరమ్మ అనే చెంచు మహిళను నిందితుడు బండి వెంకటేశ్వర్లు, ఆయన భార్య, మరో ఇద్దరు ఇంట్లో బంధించి ఇష్టం వచ్చినట్లు చితకబాదారు. అంతటితో ఆగకుండా మహిళ అని చూడకుండా ఆమె మర్మాంగాలపై పచ్చిమిర్చి కారంరుద్ది డీజిల్ పోసి ఒకటి కాదు.. రెండు కాదు.. దాదాపు 10రోజులుగా చిత్రహింసలు పెడుతూ వచ్చారు. ఈ ఘటన బాధితురాలి భర్త ద్వారా 10రోజుల తర్వాత వెలుగులోకి రావడంతో రాష్ట్ర వ్యాప్తంగా సంచలనమైంది. దీంతో ఘటన ప్రదేశానికి జాతీయ ఎస్టీ కమిషన్, ప్రజా సంఘాల నాయకులు సందర్శించి అక్కడి పరిస్థితులపై ఆరా తీశారు. అలాగే బాధితురాలిని పరామర్శించి అక్కడి ఆకృత్యాలను అడిగి తెలుసుకున్నారు. వెంటనే నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ఘటన జరిగి రెండ్రోజులు గడవకముందే అదే గ్రామంలో నాగయ్య అనే చెంచు వ్యక్తిని పొలం ఇవ్వనందుకు హతమార్చారని అభియోగాలు వెల్లువెత్తుతున్నాయి. మృతుడు నాగయ్యకు చెందిన రెండున్నర ఎకరాల భూమిని తనకు అమ్మాలని బండి వెంకటేశ్వర్లు ఒత్తిడి తెచ్చాడు. అందుకు గిరిజనుడు తాను తన పొలాన్ని అమ్మనని చెప్పారు. తనకు పొలం అమ్మవా? అంటూ నాగయ్య మర్మాంగాలపై దాడి చేసి, అంతటితో ఆగకుండా కర్కశంగా కొట్టి చంపి పాతిపెట్టారని ఆరోపణలు వినబడుతున్నాయి. చనిపోయిన నాగయ్య దశ దిన కర్మలు కూడా నిందితుడే చేయించాడు హడావిడిగా. ఈ విషయం ఎవరికి చెప్పినా మీ అంతు చూస్తామని చెంచులను బెదిరించినట్లు సమాచారం. విషయం తెలుసుకున్న మృతుడి కుమారుడు సలేశ్వరం పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే రాజకీయ నాయకులు, పోలీసులు ఈ కేసును నీరుగార్చే యత్నం చేస్తున్నట్లు ఆరోపణలు సైతం వినబడుతున్నాయి. అలాగే అమరగిరి కృష్ణా తీర ప్రాంతంలో ఆంధ్రా, ఒరిస్సాకు చెందిన అలివి మాఫియా చెంచులను చేపల వేట చేసుకోనివ్వడంలేదు. తమను ఎందుకు చేపలు పట్టనివ్వడంలేదని అడిగినందుకు గతంలో అనేకమంది చెంచుల మీద దాడులకు సైతం పాల్పడ్డారు. ఇలా కనిపించినవి కొన్ని అయితే.. కనిపించని ఘటనలు ఎన్నో ఉన్నాయి.

జిల్లాలో 30, 30(ఎ) పోలీసు యాక్ట్ అమలు : ఎస్పీ



నవతెలంగాణ - నారాయణపేట

జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని జూలై నెల రోజుల (జూలై 31 వరకు) పాటు జిల్లా వ్యాప్తం గా 30,30(ఎ) పోలీసు యాక్ట్ 1861 అమలులో ఉంటుందని ఎస్పీ యోగేష్ గౌతమ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. దీని ప్రకారం పోలీసు అధికారులకు ముందస్తు అనుమతి లేకుండా జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిదులు, వివిధ సంఘాలు ఎలాంటి ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగు లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని తెలిపారు. ప్రజల శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా, ప్రజా ధనానికి, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని హెచ్చరించారు. జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు పోలీసు వారికి ఇట్టి విషయంలో సహకరించాలని కోరారు. ఎలాంటి అనుమతి లేకుండా పై చర్య లకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్టరీత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి : ఎంపీడీఓ



నవ తెలంగాణ - ఊట్కూర్

ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా భావించి మొక్కలు నాటాలని సూచించారు.ఎంపీడీవో ధనంజయ గౌడ్ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఏపీ ఓ సత్య ప్రకాష్, సూపరింటెండెంట్ కొండయ్యలు సూచించారు. మంగళవారం వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రమైన ఉట్కూర్ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణంలో అలాగే మండల పరిధిలోని పగిడి వారి గ్రామంలో మొక్కలు నాటి నీరు పోశారు. ఆయా కార్యక్రమంలో పగిడిమారి గ్రామ సీనియర్ మెట్లు ఇస్మాయిల్ తో పాటు గ్రామపంచాయతీ సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలు అందించాలి

- అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్



నవ తెలంగాణ - నర్వ

ప్రభుత్వాసుపత్రిలో వైద్యులు అందుబాటులో ఉండి గ్రామీణ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని నారాయణపేట జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్ సూచించారు. మంగళవారం నర్వ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రజలకు ఆరోగ్య పరీక్షలు చేసి సకాలంలో వారిని ఆదుకునేలా ఉండాలని, జిల్లా ఆస్పత్రికి వచ్చిన రోగులను పరిశీలించి తక్షణమే సంబంధిత పరీక్షలు నిర్వహించి మెరుగైన వైద్యాన్ని అందించే విధంగా చూడాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. అదేవిధంగా ఆస్పత్రిలో పనిచేస్తున్న సిబ్బంది వివరాలు అడిగి తెలుసుకున్నారు. పలు రికార్డులను పరిశీలించి మందులు, ఇతర స్టాక్ గురించి అడిగారు. ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలతో సమావేశమై గ్రామాలు, వారు పని చేస్తున్న వివరాలు అడిగి తెలుసుకున్నారు. నర్వ మండలంలోని పాతర్చెడు గ్రామంలో అమ్మ ఆదర్శ పాఠశాలను సందర్శించి పనులను పర్యవేక్షించారు. పాఠశాలలో చేస్తున్న పనులను వారంలోపు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

సమాజసేవకు విరమణ లేదు..

- ప్రధానోధ్యాయులు అనిల్‌గౌడ్



మక్తల్ : సమాజసేవకు విరమణ లేదని కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు అనిల్ గౌడ్ అన్నారు. మంగళవారం ఈ నెల పదవి విరమణ పొందుతున్న అరుణ టీచర్‌కు మక్తల్ కాంప్లెక్స్ పక్షాన కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు "అనిల్ గౌడ్" ఆధ్వర్యంలో స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో "ఉద్యోగ విరమణ సన్మాన సభ" ఘనంగా నిర్వహించారు. తొలుత పూజా కార్యక్రమాలు నిర్వహించిన తర్వాత చిన్నారులచే నృత్య ప్రదర్శన నిర్వహించారు. ఆ తర్వాత కాంప్లెక్స్ హెచ్ఎం అనిల్ గౌడ్ ఆధ్వర్యంలో వక్తలు ప్రసంగించారు. ఈ సందర్భంగా అరుణ టీచర్ సేవలను కొనియాడారు. సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యున్నతమైనదని అన్నారు. అన్ని రంగాల్లో నిష్ణాతులైన వారిని తీర్చిదిద్దగల సమర్ధత కేవలం ఉపాధ్యా యులకు మాత్రమే ఉంటుందని తెలిపారు. మఖ్తల్ పట్టణంలో అనేక సంవత్సరాలుగా ఉపాధ్యాయురాలుగా అరుణ టీచర్... ఎంతో మంది విద్యార్థులను శిష్యులుగా మలిచి వారిని సమాజంలో ఉన్నత స్థాయికి చేరేలా తన వంతు సహకారం అందించారన్నారు. పదవీ విరమణ అనేది కేవలం ఉద్యోగానికి మాత్రమేనని, సమాజ సేవకు కాదని అన్నారు. ఇకమీదట సమాజ శ్రేయస్సు కోసం ఆమె మరింత కృషి చేయాలని, శేష జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని పలువురు ఆకాంక్షించారు. అనంతరం కాంప్లెక్స్ హెచ్ ఎంతో పాటు ఉపాధ్యాయ సంఘాల నేతలు, టీచర్లు, పూర్వ విద్యార్థులు, రాజకీయ నాయకులు ఆమెను శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పూర్వపు విద్యార్థులు దమయంతి, మంజుల, పీఈటీ స్వప్న, లింగమ్మ, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించాలని..

తహసీల్దార్‌కి వినతి

నవతెలంగాణ - మదనాపురం

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించాలని బీజేవైఎం అధ్వర్యంలో నాయకులు మదనాపురం మండల తహసీల్దార్ అబ్రహాం లింకన్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ యాదవ్ బీజేపీ మండల అధ్యక్షులు వంగూరు రామకృష్ణ రెడ్డి,నాయకులతో కలిసి మాట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం చూపించిన మొండి వైఖరి మాదిరిగానే కాంగ్రెస్ ప్రభుత్వం కూడా నిరుద్యోగులపై చిన్నచూపు చూస్తుందని ఎద్దేవా చేశారు.అన్ని శాఖలో మహిళలకు 33శాతం రిజర్వేషన్లను కేటాయించాలని,గ్రూప్2,3 నోటిఫికేషన్లలో పోస్టులను అదనంగా పెంచాలన్నారు.25వేల పోస్టులతో మెగా డీఎస్సీ చేపట్టాలని ప్రస్తుత డీఎస్సీకి పోస్ట్ పోన్ చేసి నూతన తేదీలను ప్రకటించాలని డిమాండ్ చేశారు. పోలీస్ కానిస్టేబుల్ నియామకాల్లో అభ్యర్థులకు అన్యాయం చేస్తున్న జీఓ 46ను వెంటనే రద్దు చేయాలన్నారు. జాబ్ క్యాలెండరును వెంటనే విడుదల చేసి నిరుద్యోగుల డిమాండ్లను నెరవేర్చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వంగూరు రామకృష్ణ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి బంగారు రవి,నాగరాజు, రాము,విష్ణు, బాలవర్ధన్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

సాదాసీదాగా.. సర్వసభ్య సమావేశం

నవ తెలంగాణ - క్రిష్ణా

మండల కేంద్రంలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ భవనంలో మంగళవారం జానయ్య ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశం మండల అధ్యక్షులు పూర్ణిమ పాటిల్ అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా మండల అధ్యక్షులు గత సమావేశం నుంచి ఇప్పటివరకు మండలంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను ఒక్కొక్కరుగా వచ్చి వివరించాలని మండల అధికారులకు సూచించారు. ముందుగా మండల వ్యవసాయ అధికారి సుదర్శన్‌గౌడ్ మాట్లాడుతూ మండలంలో 5017మంది రైతులను రైతు బీమా పథకం కింద అర్హులుగా గుర్తించడం జరిగిందని, 235 మంది రైతుల కుటుంబాలకు రూ. 5 లక్షల చొప్పున నామినీ ఖాతాలో జమ చేసినట్లు తెలిపారు. పీఎం కిసాన్ నిధులు రైతుల ఖాతాలో జమ చేసినట్లు తెలిపారు. ఈ వానకాలానికి సంబంధించి రైతుల పొలాలకు సరిపడా ఎరువులను అందుబాటులో ఉన్నాయని, ప్రతి మంగళవారం అనుభవం కలిగిన రైతులు, నిపుణులచే రైతు భవనంలో వీడియో కాన్ఫరెన్స్ ఏర్పాటు చేసి రైతులకు అవగాహన కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పశుసంవర్ధక శాఖ అధికారి మాట్లాడుతూ గొర్రెల పంపిణీ కొరకు డీడీలు కట్టిన అభ్యర్థులు డీడీ జిరాక్స్ ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్ తీసుకువచ్చి పశుసంవర్ధక శాఖ కార్యాలయంలో ఇవ్వాలని , ఇచ్చిన నెల రోజుల్లోనే తమ ఖాతాల్లో డీడీ కట్టిన అమౌంటు జమవుతుందని తెలిపారు. స్త్రీ శిశు సంక్షేమ శాఖ సూపర్వైజర్ అమ్మక్క మాట్లాడుతూ మండలంలోని ఆలంపల్లిలో అంగన్వాడీ టీచర్ పోస్ట్ ఖాళీ ఉందని, గుడెబల్లూర్ అనంపల్లి, అడవి ఖానాపూర్, ఐనాపూర్, హిందూపూర్ గ్రామంలో ఆయా పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. అదేవిధంగా ఈ సంవత్సరం నుంచి పుట్టిన బిడ్డ నుంచి ఐదు సంవత్సరాలు ఉన్న పిల్లలకు ఆటపాటల ద్వారా పిల్లలకు నేర్పించే విధంగా పాఠ్యపుస్తకాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఉపాధి హామీ ఏపీవో చంద్రశేఖర్ మాట్లాడుతూ వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మండలానికి 55,700 మొక్కలు నాటడానికి ప్రభుత్వం నిర్దేశించిందని తెలిపారు. మహిళా సమైక్య మండల ఇన్‌చార్జీ ఏపీఎం బసవరాజ్ మాట్లాడుతూ మండలంలోని ఆయా మహిళా సంఘాలకు ఇప్పటివరకు 14 కోటి 33 లక్షలు రుణాలను అందించడం జరిగిందని, ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళ శక్తిలో భాగంగా మండలానికి ఆయా యూనిట్లను ప్రభుత్వం మంజూరు చేసిందని ఆసక్తి గల మహిళలు మహిళ సమైక్య కార్యాలయాన్ని సందర్శించాలని కోరారు. మార్చ్ నుంచి మహిళా సంఘాల సభ్యులు మృతి చెందితే బీమా వర్తిస్తుందని సాధారణంగా మృతి చెందితే రెండు లక్షలు, ప్రమాదంగా మృతి చెందితే రూ.10 లక్షల బీమా వర్తిస్తుందని పేర్కొన్నారు. సర్వ సభ్య సమావేశానికి కొందరు అధికారులు డుమ్మా కొట్టడంతో ఖాళీ చేర్లు దర్శనమిచ్చాయి. దీంతో వివిధ శాఖల అధికారులు మూడు నెలలకు ఒకసారి జరిగే సర్వసభ్య సమావేశానికి హాజరు కాలేకపోయారని, దీంతో ప్రజా సమస్యలు ఎలా పరిష్కారం మవుతాయని పలువురు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నెల 4తో జెడ్పీటీసీ, ఎంపీటీసీల పదవీకాలం ముగుస్తున్న సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో అధికారులు జెడ్పీటీసీ అంజన్నమ్మ పాటిల్, ఎంపీపీ పూర్ణిమ పాటిల్, వైస్ ఎంపీపీ, ఎంపీటీసీలకు మండలాధికారులు పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ అధికారులు సమన్వయంతో మండలాభివృద్ధికి తమ కర్తవ్యాన్ని నిర్వర్తించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ దయాకర్ రెడ్డి, ఎంపీడీవో జానయ్య, ఎంపీఓ విజయలక్ష్మి, విద్యుత్ శాఖ ఏఈ ధర్మతేజ్, వైస్ ఎంపీపీ ఈశ్వర్ గౌడ, ఎంపీటీసీలు రామచంద్ర, శారద నాగప్ప, సూగమ్మ, వివిధ శాఖల అధికారులు, ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.





జెడ్పీటీసీ, ఎంపీటీసీ సభ్యులకు సన్మానం..

జెడ్పీటీసీ, ఎంపీటీసీ సభ్యులను యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పల్లె సురేష్ ఘనంగా సత్కరించారు. ఈ నెల 4తో ఎంపీటీసీ, జెడ్పీటీసీల పదవీకాలం ముగుస్తుండడంతో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వారిని పూలమాల, శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సబ్బర్ అలీ, మహేష్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

తమకు న్యాయం చేయాలని.. కలెక్టర్‌కు వినతి

నవ తెలంగాణ - మరికల్

గత కొన్ని సంవత్సరాల నుంచి ప్రజలకు ఎన్నో సేవలు అందిస్తూ ప్రభుత్వానికి , ప్రజలకు మధ్య ఉంటూ అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు అందించడంలో నాటి నుంచి ఇప్పటివరకు సేవ చేస్తున్న మీసేవ నిర్వాహకులకు న్యాయం చేయాలని నారాయణపేట జిల్లా మీసేవ జేఏసీ ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లా కలెక్టర్‌కు మంగళవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా అధ్యక్షులు మహిమూద్ అన్సారి, ఉపాధ్యక్షులు విజయ్ కుమార్, యం శంకర్,లీగల్ అడ్వైసర్ భీమ్ రాజు,ట్రెజరర్ క్రమొద్దీన్‌లు మాట్లాడుతూ పల్లె సమగ్ర సేవా కేంద్రాలు (వన్ స్టాప్ షాప్స్) పథకం కింద స్వయం సహాయక సంఘాల మహిళలకు మీసేవ, ఆధార్ కేంద్రాలను ఏర్పాటు చేయుట కోసమని మంత్రి సీతక్క ప్రకటన చేశారని, ఇంతకుముందు మీ సేవలు కొనసాగుతున్న ప్రదేశాల్లో కాకుండా ఇతర గ్రామాలలో మీసేవ కేంద్రాలను ఏర్పాటు చేసే విధంగా ప్రభుత్వం చొరవ తీసుకోవాలని కోరారు. ఇంతవరకు ఉన్న మీసేవ కేంద్రాలే సర్వీసులు లేక జీవనోపాధి భారమ వుతున్నదని, మీసేవా లావాదేవీలు, కమీషన్ నివేదికల నుండి 80శాతం మంది మీసేవా ఫ్రాంఛైజీలు నెలకు రూ 6 వేల కంటే తక్కువ కమీషన్ లను పొందుతున్నారన్నారు. ప్రతి లావాదేవీ కమీషన్ తక్కువ, జనాభా ప్రమాణాల ఆధారంగా ఇప్పటికే ఉన్న కేంద్రాల దగ్గర కొత్త మీసేవా కేంద్రాల కేటాయింపు, ప్రస్తుత , కొత్త కేంద్రాల సాధ్యతను పరిగణనలోకి తీసుకోకుండా, మీసేవా సిటిజన్ లాగిన్, టి యాప్ ఫోలియో వంటి వివిధ ఆన్‌లైన్ లేదా మొబైల్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా మీసేవా సేవల లభ్యత, అనేక అధిక తొలగింపులు ఓటర్ ఐడీకార్డు ప్రింట్ సర్వీస్, ఓల్డ్ పహాని కాపీలు, ఆర్ఓఆర్ సేవలు తదితర వాటిని మీసేవా నుంచి తొలగించడం తో అనేక మంది మీ సేవ నిర్వాహకులు లావాదేవీలు జరుగక రోడ్డున పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమయం లో మళ్లీ ప్రభుత్వం రాష్ట్రం లో ప్రభుత్వం ప్రతి గ్రామంలో మీసేవ కేంద్రాల ఏర్పాటులో భాగంగా పల్లె సమగ్ర సేవా కేంద్రాలను ఏర్పాటు చేసి వాటి ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాల మహిళల అభ్యున్నతి కోసం ప్రభుత్వం రుణాలు మంజూరు చేయడం జరుగుతున్నదని అధికారులు ఇప్పటికే ప్రకటించారన్నారు.మహిళా స్వయం సహాయక సంఘాల కోసం ప్రతిపాదిత కొత్త మీసేవ కేంద్రాలకు మేము వ్యతిరేకం కాదని, అయితే ఇది మా జీవనోపాధి పై తీవ్ర ప్రభావం చూపుతున్నందున మీసేవ కేంద్రాలు లేని గ్రామ పంచాయతీలలో కొత్త మీసేవ కేంద్రాలను కేటాయించాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా గ్రామానికి ఒక మీసేవ కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు తెలంగాణ ప్రభుత్వము తీసుకున్న నిర్ణయం ప్రకారం ఇంతవరకు మీసేవ కేంద్రాలను నిర్వహిస్తున్న దగ్గర కాకుండా ఇతర ప్రదేశాన్ని గుర్తించి అక్కడ మీసేవ కేంద్రాలను ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ కలెక్టర్, డీఆర్డీఏ అధికారులకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల మీ సేవ నిర్వాహకులు వెంకట్ రాం రెడ్డి, నాయుడు, ప్రకాశ్, శేఖర్,శ్రీనివాసులు, రాయుడు, మురళి పాల్గొన్నారు.



నేడు మండల సర్వసభ్య సమావేశం

నవ తెలంగాణ - మరికల్

మరికల్ పట్టణంలోని రైతు వేదిక, ఆవరణలో బుధవారం ఉదయం 11 గంటలకు మండల సర్వ సభ్య సమావేశం నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో పావని, సూపరింటెండెంట్ సోమయ్య, తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆయా శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పత్రిక మిత్రులు, విధిగా హాజరు కావాలని కోరారు.

ప్రజాప్రతినిధులను..

సన్మానించిన మంత్రి జూపల్లి



పెద్ద కొత్తపల్లి : మండల కేంద్రంలోని పోల మల్లారెడ్డి ఫంక్షన్ హాల్ లో ఎంపీపీ, జెడ్పీటీసీ, ఎంపీటీసీలను ఎక్సైజ్ పర్యటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మంగళవారం పదవీ కాలం ముగింపు సందర్భంగా శాలువాలు కప్పి పూల మాలవేసి ఘనంగా సన్మానించారు. అలాగే ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ తన ఐదు సంవత్సరాల గౌరవ వేతనం, మరింత డబ్బులతో గ్రామ పంచా యతీ కార్మికులను దుస్తులను, వికలాంగులకు మూడు చక్రాల బండిను మంత్రి వారికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంకితభావంతో పనిచేస్తే ప్రజలు ఎప్పుడు మర్చిపోరని , ప్రజల హృద యంలో చిరస్థాయిగా నిలుస్తామని అన్నారు. ఇంత పెద్ద కార్యక్రమాన్ని చేయడం నిజంగా గర్వించదగ్గ విషయమని అన్నారు. 161 మంది గ్రామపంచాయతీ కార్మికులకు చీరలు, మగవారికి దుస్తులను అలాగే 21 మంది వికలాంగులకు మూడు చక్రాల బండ్లని అందజేయడం మంచి కార్యక్రమం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్, జెడ్పీటీసీ మేకల గౌరమ్మ చంద్రయ్య యాదవ్, సింగిల్ విండో అధ్యక్షులు బుడుగు శ్రీనివాసులు, మాజీ ఎంపీటీసీ దండు నరసింహ. మండల ఎంపీటీసీలు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు. వార్డు సభ్యులు, మండలంలోని అన్ని గ్రామపంచాయతీ కార్మికులు మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మద్యం వాహనం వచ్చేసిందోచ్..!

- గ్రామాల్లో జోరందుకున్న మద్యం విక్రయాలు

నవ తెలంగాణ - ఊట్కూర్

గ్రామాలలో నిత్యం ఉదయం అయితే చాలు మద్యం కాటన్‌లు నిండిన వాహనం దర్శనమిస్తోంది. మద్యం వాహనం వచ్చేసిందోచ్ అని ప్రజలు చరిచంచుకుంటున్నారు. ప్రతినిత్యం మండలంలోని ఏదో ఒక గ్రామంలో మద్యం వాహనం రాక తప్పడం లేదు.. వాహనంలో మినరల్ వాటర్ బాటల్ పెట్టుకుని వాహనం వచ్చే విధంగా మద్యం కాటన్ పెట్టుకొని వాహనం తిరుగుతున్నట్లు మండల ప్రజలు వాపోతున్నారు. మండలంలోని పలు గ్రామాలలో నిత్యం మద్యం వాహనం తిరుగుతున్న పట్టించుకునే వారు కరువయ్యారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గామాలకు వాహనంలో మద్యం సరఫరా కావడంతో అక్రమ మద్యం వ్యాపారం మూడు పూలు.. ఆరు కాయలుగా వికసిస్తోంది. గ్రామాలలో మద్యం అమ్మకాలు బాటిల్ వెంట పది రూపాయల నుంచి 15 రూపాయలు వరకు అధికంగా అమ్మకాలు కొనసాగిస్తున్నారు. దీంతో మద్యం ప్రియులకు ఆసరా తీసుకొని అధిక ధరలకు అమ్మకాలు కొనసాగిస్తున్నట్లు పలువురు వాపోతున్నారు. ఎన్నికల సమయంలో గ్రామాలలో అక్రమ మద్యం వ్యాపారం అడ్డు కట్టబడింది.మళ్లీ గ్రామాలలో మద్యం వ్యాపారం జోరందుకుందని ప్రజలు వాపోతున్నారు. ఇంత జరుగుతున్న సంబంధిత అధికారులకు తెలియకపోవటం కోసమెరుపు. మత్తు పదార్థాలకు బానిసలు కారాదని అనేకసార్లు అవగాహన సదస్సు కార్యక్రమాలు కొనసాగుతున్నా.. మరోపక్క గ్రామాలలో అక్రమంగా మద్యం వ్యాపారం కొనసాగుతోంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అక్రమంగా మద్యం వ్యాపారం కొనసాగిస్తున్న వారిని వాహనంలో మద్యంను సరఫరా చేస్తున్న వారిని గుర్తించి వారిపై చట్టం పరంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని మండల ప్రజలు అభిప్రాయ వ్యక్తం చేస్తున్నారు .



పాల బిల్లుల కోసం ..

పాడి రైతుల ఎదురుచూపులు

- నాగర్‌కర్నూల్ జిల్లాలో రూ.5 కోట్ల బకాయిలు



నవ తెలంగాణ - అచ్చంపేట

జిల్లావ్యాప్తంగా వివిధ గ్రామాల గ్రామాల నుంచి విజయ డైరీ పాలను సేకరిస్తుంది. కొల్లాపూర్, నాగర్‌కర్నూల్, అచ్చంపేట, కల్వకుర్తి కేంద్రాలలో పాలశీతలికరణ కేంద్రాలు ఉన్నాయి. వీటి పరిధిలో ఉన్న సొసైటీల ద్వారా పాడి రైతుల నుంచి పాలు సేకరిస్తారు. అచ్చంపేట పాలశీతలీకరణ కేంద్రంలో 72 సొసైటీలు ఉన్నాయి. రోజు 1000. మంది పాడి రైతులు 13000 లీటర్ల పాలు విజయ డైరీ కి పోస్తున్నారు. జిల్లావ్యాప్తంగా 150 సొసైటీలు ఉన్నాయి. నిత్యం 7500 మంది రైతులు నుంచి లక్ష లీటర్లు పాలను సేకరిస్తున్నారు. పాల బిల్లులు 15 రోజులకు ఒకసారి చెల్లించవలసి ఉంటుంది. అధికారుల సమన్వయం లోపంతో పాల బిల్లులు ఆలస్యం జరిగింది.45 రోజులకు సంబంధించిన మూడు బిల్లులు రూ.5 కోట్లు పైగా బకాయిలు రావాల్సి ఉంది. పాడి రైతులను ప్రోత్స హించేందుకు ప్రభుత్వం లీటర్ ధర పైన అధికంగా రూ .4 రూపాయలు చెల్లిస్తున్నారు. ప్రోత్సాహక నిధులు కూడా కొన్ని లక్షలు బకాయిలు ఉన్నట్లు తెలుస్తుంది.

పాల బిల్లుల బకాయిల వివరాలపై..

ప్రభుత్వానికి నివేదిక ఇచ్చాం..

- సత్యనారాయణ విజయ డైరీ, డి.డి.

పెండింగ్‌లో ఉన్న పాల బకాయిల బిల్లుల వివరాలను ప్రభుత్వానికి నివేదిక ఇచ్చాం . పాడి రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదు. త్వరలోనే పాల బిల్లులు విడుదల అవుతాయి. నేరుగా పాడి రైతుల ఖాతాలో బిల్లులు జమ చేయడం జరుగుతుంది.

గిరిజన బాలుర హాస్టల్ విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలి

- తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం ధర్మానాయక్

నవతెలంగాణ - అచ్చంపేట

లింగాల గిరిజన హాస్టల్ భవనం శిథిలావస్థకు చేరుకుంది. హాస్టల్ బిల్డింగు ఎప్పుడు కూలుతుందోనని భయం భయంతో విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. వసతులతో పాటు సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం ధర్మనాయక్ డిమాండ్ చేశారు. మంగళవారం గిరిజన బాలుర వసతి గృహాన్ని గిరిజన సంఘం బృందం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాత్రూమ్స్ లేక ఊరు బయటకి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని, ఎవరికి చెప్పిన పట్టించు కోవడ ంలేదని, కనీసం నీళ్ల సమస్య నైనా పరిష్కారం చేయండి అని హాస్టల్ వార్డెన్ ను విద్యార్థులు బృందం దృష్టికి తీసుకొచ్చినట్లు తెలిపారు.తాగడానికి మంచి నీటి సౌకర్యం కూడా కల్పించడం లేదని తినేటప్పుడు నీళ్ల లేక ఎక్కిలి వచ్చిన అట్లాగే ఇబ్బంది ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నోటు పుస్తకాలు వచ్చి స్టోర్ రూమ్ లో మొలుగుతున్నాయని, తెరిచి 20 రోజులు కావస్తున్న విద్యార్థులకు పంపిణీ చేయలేదన్నారు. కాలం చెల్లిన స్నాక్స్ ఇస్తున్నారని అన్నారు. సరఫరా చేసిన జీసిసిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కరెంటు వైర్లు వేలాడబడుతున్న పట్టించుకునే వాడే లేడు విద్యార్థుల షాక్ తగిలితే అంతే సంగతులు. వాటర్ ట్యాంకి శుభ్రం చేయక కొన్ని సంవత్సరాలు కావస్తుందని విద్యార్థులు తెలిపారు. హాస్టల్లో విద్యార్థులు ఆటలాడుకోవటానికి ఆట వస్తువులు లేవు సౌకర్యం కల్పించే నాధుడే లేడన్నారు. గిరిజన సంక్షేమ శాఖ జిల్లా అధికారి హాస్టలను సందర్శించి వెంటనే విద్యార్థులకు వసతులు, సౌకర్యాలు, సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయులకు ఘన సన్మానం



నవతెలంగాణ - గట్టు

బల్గేర ఎంపీపీఎస్ పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేసి బదిలీలో భాగంగా వేరే పాఠశాలలకు వెళుతున్న రంగన్న , శేఖర్‌కి , ఈ పాఠశాలకు పదోన్నతి ద్వారా ఎల్ ఎఫ్ ఎల్ ప్రధానో పాధ్యాయులు వచ్చిన దినవతిని గ్రామ యువకుల ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కృష్ణయ్య గౌడ్ , అంగన్వాడీ టీచర్లు అలివేలమ్మ , లక్ష్మి , కవిత , సి ఆర్ ఎఫ్ కన్వీనర్ బాసు బొజ్జయ్య నాయుడు, ప్రధాన సలహాదారులు బాసు గోపాల్, వీరేశ్ , బాసు సాయి, మాజీ ఎస్ఎంసీ చైర్మన్ ఇషాక్, వాటర్ మెన్ నర్సింహులు, ఫీల్డ్ అసిస్టెంట్ తిమ్మప్ప, ఎం వి ఎఫ్ వాలంటీర్ బాసు నరసన్న, చిరంజీవి,.శంకర్, వీర ట్రైలర్, వీరేష్, గంగన్న పాల్గొన్నారు.

రేపు జిల్లా స్థాయి అథ్లెటిక్స్ ఎంపికలు

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

జిల్లాస్థాయి అథ్లెటిక్ ఎంటికలు ఈ నెల 4న (గురువారం) నిర్వహించనున్నట్లు జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు బీసన్న, సతీష్ కుమార్‌లు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 07-07-2024తేదీలల్లో గోపి చందు, అకాడమీ ,ఈనాడు లక్ష్య కొరకు ,గచ్చిబౌలిలోని స్టేడియంలో జరగబోయే 07-7-2024వ తెలంగాణ స్టేట్ కిడ్స్ (అండర్-8,10,12 సం,,ల బాలురు, బాలికలు),.యూ 8, 50ఎ, 300ఎ, స్టాండింగ్ బ్రాండ్ జంప్ (అండర్-10, 100మీటర్స్, 300, లాంగ్ జంప్ అండర్ యూ 12 , 100 ఎ, 400, 600 మీటర్స్, అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్-2024, మీట్‌లకు గద్వాల సమీపంలోని ఇండోర్ స్టేడియంలో ఈ నెల 04-07-2024 గురువారం ఉదయం 9:30 గంటలకు జిల్లా స్థాయి అథ్లెటిక్స్ ఎంపికలు నిర్వహించనున్నామని జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులతో పాటు నగేష్, వెంకటరాములు, తెలిపారు. మిగతా వివరాలకు కోచ్ అంజి, అశోక్‌లను 7013168158 సంప్రదించాలని కోరారు.

కొత్త చట్టాల ప్రకారం.. కేసు నమోదు

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల



జోగుళాంబ గద్వాల్ జిల్లా పరిధిలోని రాజోలి మండల కేంద్రానికి చెందిన బటికేరి శ్రీనివాసులు సోమవారం అనారోగ్య సమస్యలు, కుటుంబ సమస్య లతో జీవితం పై విరక్తి చెంది సుంకేసుల డ్యాం లో దూకి మృతి చెందాడు. ఆయన కుమారుడు బటికేరి భసవరాజు ఫిర్యాదు మేరకు.. 01 జూలై నుంచి భారతదేశ కొత్త చట్టాలు అమలు కావడంతో ఎస్పీ టీ. శ్రీనివాస రావు అదేశాల మేరకు.. రాజోలి ఎస్ఐ జగదీష్ సెక్షన్ 194 భారతీయ నాగరిక్ సురక్ష సంహిత చట్టం ప్రకారం కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మా ట్లాడుతూ జిల్లా పరిధిలో ఉన్న పోలీసు అధికారులకు, సిబ్బందికి కొత్త చట్టా లపై అవగాహన కలిగి ఉండేందుకు విడతల వారీగా శిక్షణ నిర్వహి స్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లా లోని సిబ్బందికి, అధికారులకు ఓరియెంటెడ్ తరగతులు నిర్వహించి 100శాతం సిబ్బందికి, అధికారులకు శిక్షణ ఇస్తున్నా మన్నారు. కొత్త చట్టాలను అనుసరించి కేసులు నమోదు చేయడం తో పాటు పకడ్బందీ గా అమలు చేయడం జరుగుతుందని అన్నారు. అలాగే కొత్త చ ట్టాల ఎస్ ఓపీని అనుసరించి విచారణ చేపట్టడం, సాక్ష్యాధారాలను సేకరించి న్యాయ స్థానాలలో చార్జ్ షీట్ వేయడం జరుగుతుందని అన్నారు. ఈ మూడు కొత్త క్రిమినల్ చట్టాలలో సమకాలీన కాలం, వాడుకలో ఉన్న సాంకేతికతలకు అను గుణంగా అనేక కొత్త నిబంధనలు చేర్చడం జరిగిందని, బాధిత వ్యక్తుల హక్కులను పరిరక్షించడం, నేరాల విచారణను సమర్థ వంతంగా నిర్వహి ంచడానికి అనుగుణంగా కొత్త క్రిమినల్ చట్టాలను రూపొం దించడం జరిగిం దని అన్నారు. కొత్త చట్టాల వర్తింపు, నేరాలు, అందుకు సంబంధించిన కేసులతో వ్యవహరిస్తున్నప్పుడు వాటిని ఎలా గ్రహించాలనే దానిపై అధికా రులకు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. అలాగే రైటర్స్‌కు ఎలాంటి సందేహాలున్న జిల్లా నుంచి శిక్షణకు వెళ్లి వచ్చిన ఎక్స్‌పర్ట్ ఉన్నతాధికారులను సంప్రదించి ముందుకు వెళ్లేవిధంగా చర్యలు చేపట్టినట్లు ఎస్పీ తెలిపారు.

అరకొర వసతులు.. అడ్డగోలుగా ఫీజులు

- దొరికినంత దోచుకుంటున్న.. ప్రైవేట్ పాఠశాలలు
- పట్టిపట్టనట్లుగా వ్యవహరిస్తున్న అధికారులు
- ఆందోళనలో విద్యార్థుల తల్లిదండ్రులు

నవతెలంగాణ - అయిజ

అయిజ మండల కేంద్రంలో ప్రైవేట్ పాఠశాలలు భారీగా ఫీజులు పెంచడంతో పాటు కొన్ని బడుల్లో ఏకంగా బంపర్ ఆఫర్ అంటూ వన్ టైం సెటిల్మెంట్ పై 10శాతం డిస్కౌంట్ ఇస్తున్నారు. ఫీజులతో పాటు పుస్తకాలు యూనిఫామ్, ట్యాబ్స్ అదనపు బాదుడు.. ఇంకోవైపు మెయింటెనెన్స్, బస్సు సౌకర్యం అంటూ ప్రైవేట్ పాఠశాలలు వసూలు చేస్తున్నాయి. పుస్తకాలు, ఫీజుల పేరుతో అడ్డ గోలుగా దోపిడీకి పాల్పడుతున్నాయని విద్యార్థులు తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పేదవాడికి ప్రైవేట్ విద్య తడిసి మేెపెడవుతుంది. బడుల్లోనే లేదా బడి బయట యూనిఫాం, నోట్, పాఠ్యపుస్తకాల విక్రయించవచ్చని హైకోర్టు నుంచి ఆర్డర్ కాపీ ఉందని యజమాన్యం పేర్కొంటుండటం గమనార్హం. మరోవైపు విద్యార్థి సంఘాలు అలాంటివి ఏమీ లేవు అంటూ ఆరోపిస్తున్నాయి. దీంతో పోలీస్ స్టేషన్ వరకు విద్యార్థి సంఘాలు, ప్రైవేట్ స్కూల్ యాజమానులు చేరుకున్న సందర్భంలో పోలీసులు విద్యాశాఖ అధికారులను అడిగి తెలుసుకుని దీనిపై చర్య తీసుకుంటామని పేర్కొన్నారు. ప్రభుత్వ బడుల్లో ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెట్టిన అంతంతమాత్రంగానే సాగు తోందని తల్లిదండ్రులు పేర్కొంటున్నారు. దీంతో ప్రైవేట్ స్కూల్లో బాట పడుతున్న సందర్భాలు లేకపోలేదు. ఈ నేప థ్యంలో అయిజలో ప్రభుత్వ స్కూల్లో 5వ తరగతి చదివిన విద్యార్థిని ప్రైవేట్ పాఠశాలలో అడ్మిషన్ చేయాలని తల్లి దండ్రులు తీసుకెళ్లితే మీ పిల్లాడికి ఇక్కడ చదువు చెప్పలేం చెప్పిన అర్థం చేసుకునే జ్ఞానం ఉండదని, ఈ పిల్లాడిని తమ స్కూల్లో జాయినింగ్ చేస్తే రేపు పొద్దున మా స్కూల్ కు ఎవరైనా వచ్చి బుక్స్ ముందు ఉంచి ఇది చదువు బాబు అంటే ఆ పిల్లోడు చదవలేడని పేర్కొనడం విశేషం. మా స్కూల్‌లో మీ పిల్లాడిని అడ్మిషన్ చేసుకోలేం అంటూ ఓ స్కూల్ యజమాన్యం పేర్కొనడం గమనార్హం. ఒక ప్రభుత్వ పాఠశాల నుంచి వస్తే అంత చిన్న చూపు చూస్తారా అంటూ విద్య నేర్పించడానికి ఏ స్కూల్ అయితే ఏమంటూ ఆ తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో 25 కు పైగా పాఠశాలలు, 7 వేల పైచిలుకే విద్యార్థులు ఉన్నారు. దాదాపు ప్రతి ఏటా రూ.15 కోట్ల 50 లక్షలు అయిజ మండల ప్రైవేట్ స్కూళ్ల వసూలు. నిబంధనలు బేఖాతర్ ఖర్చులతో చదువులు భారం నర్సరీకి ఏడాదికి రూ.12 వేలు! వసతులు మాత్రం అంతంత మాత్రమే. ఇష్టారాజ్యంగా యాజమాన్యాలు కిమ్మనని విద్యాశాఖ తూతూ మంత్రంగా అధికారులు స్కూళ్లపై దాడులు, సీజ్ చేసిన బుక్కులు పక్కదారి పట్టిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ప్రైవేట్ బడిలో ఫీజులు గుర్తొస్తేనే భయం వేస్తోంది. ఏటా ఒక పద్ధతి, ఒక విధానం అంటూ లేకుండా అధికంగా ఫీజులు పెంచుతున్న పాఠశాలలు కొకొల్లాలు. కేవలం ఫీజులే కాదండోయ్.. డొనేషన్లు, డెవలప్‌మెంట్ ఛార్జీలు అని రకరకాల ఫీజులతో దోపిడీ చేస్తున్నారని తల్లిదండ్రులు వాపోతున్నారు. ప్రభుత్వ అధికారులు నియంత్రణకు చర్యలు చేపడుతున్నామంటున్న కానీ.. సంవత్సరాలు గడుస్తున్నా పరిస్థితిలో ఎలాంటి మార్పు రావట్లేదు. యథేచ్ఛగా ఫీజుల దోపిడీ కొనసాగుతోందని తల్లిదండ్రులు అంటున్నారు. జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో ప్రైవేట్ స్కూళ్లలో ఫీజులు భారీగా వసూలు చేస్తున్నారు. నర్సరీ నుంచి మొదలు పదో తగరతి వరకూ ఏటేటా రూ.వేలల్లో ఫీజు పెంచుతూ నిలువు దోపిడీ చేస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులను పేర్కొంటున్నారు. వివిధ వసతులు, వస్తువులు తదితర కారణాలు చెప్పి నర్సరీ తరగతులకే రూ.10 వేల నుంచి రూ.32వేలు వసూలు చేస్తున్నప్పటికీ విద్యా శాఖ అధికారులు పట్టించుకోవడం లేదనే ఆరోపణలు లేకపోలేదు. గల్లీకో పాఠశాల పెట్టి తల్లిదండ్రులను ఆకర్షిస్తున్నారు. ఈ-టెక్నో, కాన్సెప్ట్, టాలెంట్, ఎక్సలెన్స్ వంటి తోక పేర్లతో పాఠశాలలు నెలకొల్పుతూ రూ.వేలల్లో ఫీజులు గుంజుతున్నారు. దీనిని నియంత్రించాల్సిన విద్యాశాఖ అధికారులు తమకే సంబంధం లేదన్నట్టు తూతూ మంత్రంగా దాడులు





నిర్వహిస్తూ పట్టించుకోవడం లేదని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రైవేట్ స్కూళ్లకు రికగ్నిషన్ మాత్రం ఇస్తూ ఫీజులు ఎంత వసూలు చేస్తున్నా చర్యలు తీసుకోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్చేందుకు తల్లిదండ్రులు వెనకడుగు వేస్తున్నారు. దీన్నే ప్రైవేట్ స్కూళ్ల యాజమాన్యాలు అనుకూలంగా మలుచుకుంటూ ఫీజులను ఏటికేడు రూ.వేలల్లో పెంచుతున్నాయి. అయిజ మండల కేంద్ర ప్రాంతాల్లో 25 పైగా ప్రైవేట్/కార్పొరేట్ స్కూళ్ల కొసాగుతున్నాయి. వీటిల్లో 7 వేల మంది వరకు విద్యార్థులు ప్రతి సంవత్సరం రూ.15 కోట్లు పైనే ఫీజులు కడుతూ చదువుకుంటున్నారు. ఆకర్షణీయ పేర్లతో మోసం ఏటేటా ప్రైవేటు విద్యా సంస్థలు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. తల్లిదండ్రులను ఆకర్షించేందుకు ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల డిస్కౌంట్ ఆఫర్ కూడా నడుస్తున్నది. ఫీజు మొత్తం ఒకేసారి చెల్లిస్తే 20 శాతం రాయితీ.. మూడు విడుతల్లో చెల్లిస్తే 15 శాతం డిస్కౌంట్ ఇస్తామని లెక్కలేసి మరీ చెబుతున్నారు. విద్యాహక్కు చట్టం ప్రకారం డొనేషన్లు లేకుండా అడ్మిషన్లు ఇవ్వాలి. ప్రభుత్వం నిర్ణయించిన మేకే ఏటా ఫీజులు తీసుకోవాలి. కానీ ప్రైవేట్ స్కూళ్ల యాజమాన్యాలు నిబంధనలను పాటించకపోవడం గమనార్హం. అయిజ పట్టణాల్లోని దాదాపు అన్ని ప్రైవేట్ పాఠశాలలు అధిగ ఫీజులు వసూలు చేస్తూ ప్రజలను నిలువు దోపిడీకి గురిచేస్తున్నాయి. కొన్ని స్కూళ్లకయితే ప్రభుత్వ గుర్తింపు కూడా లేకుండానే కొనసాగిస్తుండడం కొసమెరుపు. రికగ్నిషన్ లేని పాఠశాలల్లో చదివే పిల్లలు భవిష్యత్తులో చాలా నష్టపోయే ప్రమాదం ఉంది. కొన్ని చోట్ల 7వ తరగతి వరకే గుర్తింపు ఉన్నా హైస్కూల్ వరకూ తరగతులు నిర్వహిస్తున్నారు. ఇలాంటి వాటిల్లో చదివిస్తే విద్యార్థి ప్రైవేట్‌గా చదివినట్టే గానీ రెగ్యులర్ స్టడీ కిందికి రాదు. వేలల్లో ఫీజు కట్టి ప్రైవేట్ సర్టిఫికెట్ తీసుకోవడం అన్న మాట! తల్లిదండ్రులు ప్రభుత్వ గుర్తింపు ఉన్న పాఠశాలలోనే పిల్లలను చదివించాలి. పిల్లలను ఉన్నత చదువులు చదివించాలని కలలు కనే తల్లిదండ్రులకు ఫీజులు పెనుభారంగా మారుతున్నాయంటూ తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థులకు అవసరమైన సామగ్రిని ప్రైవేట్ స్కూల్స్‌లో విక్రయించరాదని ప్రభుత్వం హుకూం జారీ చేసింది. అయితే అందుకు విరుద్ధంగా ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు కొత్త ప్రణాళికలు రచిస్తున్నాయి.పాఠశాలల పక్కనే ఒక ఇంటిని అద్దెకు తీసుకొని అందులోనే పుస్తకాలు, నోట్‌బుక్స్ ఇలా విద్యార్థులకు కావాల్సిన సామగ్రిని విక్రయిస్తున్నారు. ఇదే విషయమై ఎంఈవోను వివరణ అడుగగా పాఠశాలలో విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని.. పాఠశాల వెలుపల విక్రయిస్తే ఏమీ చేయలేమని బదులిచ్చారు. కానీ ప్రతి సంవత్సరం సీజ్ చేసిన పుస్తకాలు ఎక్కడికి వెళ్తున్నాయో తెలియదు. ఏది ఏమైనాప్పటికీ ప్రభుత్వ స్కూల్లో ఉన్న పుస్తకాలను ప్రైవేట్ స్కూల్లో కూడా కొనసాగించొచ్చు కదా అని పలువురు విశ్వేషకులు అంటున్నారు.

మొక్కలు నాటి సంరక్షించాలి

- ఎంపీపీ, మండల అభివృద్ధి అధికారి



నవతెలంగాణ - ఉండవల్లి

మొక్కలు నాటి సంరక్షించాలని ఎంపీపీ అశోక్‌రెడ్డి, మండల అభివృద్ధి అధికారి అంజిరెడ్డిలు పేర్కొన్నారు. మంగళవారం వన మహోత్సవంలో భాగంగా మానవపాడు ఎంపీపీ , మండల అభివృద్ధి అధికారి అంజిరెడ్డిలు మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. మానవపాడు మండల పరిధిలోని పల్లెపాడు గ్రామంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి గ్రామ పంచాయతీలో ఇచ్చిన టార్గెట్ ప్రకారం మొక్కలు నాటి సంరక్షించాలని అన్నారు. మండ లంలోని పల్లెపాడు గ్రామ పంచాయతీలో రికార్డులను పరిశీ లించారు. గ్రామపంచాయతీ రికార్డులను పరిశీలించి అసంతృప్తిని వ్యక్తం చేశారు. స్థానిక అధికారులు ఎప్పటి పనులు అప్పుడు పూర్తి చేసుకోవాలని, పనులను పెండింగ్‌లో పెట్టుకోకుండా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి సిబ్బంది, కూలీలు పాల్గొన్నారు.

చిత్తడి.. చిత్తడిగా రోడ్డు..!

- పట్టించుకోని గ్రామాధికారులు, పాలకులు
- ఇబ్బందుల్లో స్థానికులు



నవ తెలంగాణ - ఉండవల్లి

మండలంలోని తక్కశిల గ్రామంలో రోడ్డుపైనే నీరు నిల్వ ఉండడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి నెలకొంది. చిన్నపాటి వర్షానికి మురికి నీరు నిల్వ ఉండడంతో పరిసరాలు అపరిశుభ్రంగా మారుతున్నాయి. గ్రామ అధికారులు , నాయకులు పట్టించుకోక పోవ డంతో మెయిన్ రోడ్డు దుస్థితి దుర్భరంగా మారుతోంది. ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకువచ్చినప్పటికి పట్టించుకోవడంలేదని స్థానికుడు చాంద్‌భాష ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వెంటనే మురుగు నిల్వ ఉండకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు. తక్కశిల నుంచి ప్రగటూరుకు వెళ్లే రోడ్డు చిన్నపాటి వర్షానికే దుర్భరంగా మారుతుందని, డ్రైనేజీలు లేకపోవడంతో చిత్తడి చిత్తడిగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే ఎంపీ వెంటనే నిధులు మంజూరు చేసి రోడ్డు డ్రైనేజీలు వేయాలని స్థానికుడి చాంద్ బాషా కోరారు.

వర్గీకరణ సాధనకు..

వంగపల్లి దీక్షను విజయవంతం చేయాలి

- మల్లెపోగు లక్ష్మణ్ మాదిగ

నవతెలంగాణ - అలంపూర్

ఈ నెల 7న హైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్ద ఎమ్మార్పీఎస్ టీఎస్ ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాస్ మాదిగ చేపట్టనున్న వంగపల్లి దీక్షను విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు మల్లెపోగు లక్ష్మణ్ మాదిగ పిలుపునిచ్చారు. మంగళవారం అలంపూర్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం ఎదుట దీక్షకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ అంశాన్ని పరిష్కరించకుండా జాప్యం చేస్తూ మాదిగలకు అన్యాయం చేస్తున్న కేంద్ర వైఖరికి నిరసనగా ఎమ్మార్పీఎస్30వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వంగపల్లి శ్రీనివాస్ మాదిగ దీక్షను చేపట్టినట్లు తెలిపారు. మాదిగలకు ఎస్సీ ఏ, బీ, సీ డీ వర్గీకరణ ద్వారానే విద్యా, ఉద్యోగ రంగాల్లో అవకాశాలు లభిస్తాయని, జస్టిస్ రామ చంద్రరాజు కమిషన్ మాదిగ స్థితి గతులను అధ్యయనం చేసి వర్గీకరణకు అనుకూలంగా నివేదిక ఇచ్చిందని అన్నారు. రాజకీయ పార్టీలు వర్గీకరణకు మద్దతు ఇస్తాం అంటూ



మాదిగలను ఓటు బ్యాంకుగా ఉపయోగించుకుంటూ మభ్యపెడుతూ 30 ఏండ్ల వర్గీకరణ అంశం మాదిగల్లో రాచపుండుగా మానకుండా చేశారని విమర్శించారు. వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో వర్గీకరణ బిల్లు పెట్టాలని డిమాండ్ చేశారు. జోగులాంబ గద్వాల్ జిల్లా నుంచి మాదిగ సోదరులు అధిక సంఖ్యలో ఇందిరాపార్క్ దగ్గర చేపట్టనున్న దీక్షకు తరలి రావాలని పిలుపునచ్చారు. ఈ కార్యక్రమంలో రెడ్డిపోగు ప్రేమదాసు మాదిగ, మండల సీనియర్ నాయకులు ఎల్లన్న మాదిగ, కషపోగు జయాన్న మాదిగ, కిరణ్ మాదిగ, లాజర్ మాదిగ, సిరాజ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

బొగ్గు గనుల ప్రైవేటీకరణ ఆపి సింగరేణికి అప్పగించాలి

- వామపక్ష నాయకులు

నవతెలంగాణ - వనపర్తి రూరల్

మంగళవారం నాడు సిపిఐ కార్యాలయంలో సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బాల్ రెడ్డి మాట్లాడుతూ బొగ్గు గనుల ప్రైవేటీకరణ ఆపి సింగరేణికి అప్పగించాలని ఆయన డిమాండ్ చేశారు ఈ ప్రైవేటీకరణ వేలంకు నిరసనగా ఈనెల 5వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద వామపక్షాల ఆధ్వర్యంలో జరిగే ధర్నాను విజయవంతం చేయా లని ఆయన కోరారు బిజెపి ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతుందని వాటిని రక్షించుకోవాల్సిన అవసరం ప్రజలపై ఉందని అన్నారు. దేశంలో మన రాష్ట్రంలో బొగ్గు గనుల వేలానికి కేంద్రం తెరతీసింది అన్నారు. సింగరేణి దేశానికే తల మాణికమని వాటిని వేలం వేసి ప్రవేట్ సంస్థలకు అప్పగించి కార్మికుల కడుపు కొట్టే కుట్ర చేస్తుందని అన్నారు. ప్రభుత్వ ఆధీనంలో ఉం టేనే కార్మికులకు సంక్షేమం జరుగుతుందని న్యాయం జరుగుతుందని అన్నారు. కేంద్ర విధానాలకు నిరస నగా వామపక్ష పార్టీలు అన్ని కలెక్టర్ కార్యాలయాల ముందు ధర్నాకు పిలుపునిచ్చాయని అన్నారు. ఆ రోజు జరిగే ధర్నాకు సీపీఐ, సీపీఐ(ఎం), సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ తదితర పార్టీల



నాయకులు, కార్యకర్తలు , కార్మికులు పెద్ద ఎత్తున పా ల్గొని ధ ర్నాను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మోష రమేష్ ,గోపాలకృష్ణ సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు మండ్ల రాజు ఆర్ ఎస్ రమేష్ పాల్గొన్నారు

నేటి నుంచి అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ పరీక్షలు

- స్టడీ సెంటర్ సమన్వయకర్త భాస్కర్ రెడ్డి

నవతెలంగాణ - నారాయణపేట

డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ సెకండ్ ఇయర్ 4వ సెమిస్టర్ పరీక్షలు బుధవారం నుంచి ప్రారంభం కానున్నాయని స్టడీ సెంటర్ సమన్వయకర్త భాస్కర్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు తప్పనిసరిగా హాల్ టికెట్ , ఐడెంటి కార్డు తీసుకొని రావాలని సూచించారు.

బదిలీ అయిన టీచర్లను రిలీవ్ చేయాలి

- పీఆర్‌టీయూ తెలంగాణ జిల్లా అధ్యక్షులు జీ. లక్ష్మీనారాయణ

నవ తెలంగాణ - కందనూలు

ఇటీవల నిర్వహించిన ఉపాధ్యాయుల బదిలీల్లో బదిలీలు పొందిన సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులను రిలీవ్ చేసి కొత్త స్థానాల్లో చేరేలా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని పీఆర్‌టీయూ తెలంగాణ జిల్లా అధ్యక్షులు జీ. లక్ష్మి నారాయణ , ప్రధాన కార్యదర్శుల ఎస్. సాయిరెడ్డి డిమాండ్ చేశారు. పదేళ్లుగా పదోన్నతులు లేక, బదిలీలు చేపట్టక పోవడంతో ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బంది పడ్డారు. కోర్టు కేసులు తదితర అవాంత రాలను అధిగమించి పదోన్నతుల ప్రక్రియ పూర్తయింది. ఉన్నత పాఠశాలల్లో సబ్జెక్టు టీచర్ల కొరత తీరింది. యితే జిల్లాలో 561 మంది ఎస్జీటీలు బదిలీలు పొందగా విద్యాశాఖ అధికారులు అకస్మాత్తుగా 2021లో తీసుకువచ్చిన రేషనలైజేషన్ నిబంధనలను అమలు చేస్తుండటంతో బదిలీ పొందిన ఎస్జీటీలలు రిలీవ్ కాలేకపోయారని వారు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. పది పన్నెండేళ్లుగా సరైన రవాణా సౌకర్యం లేని మారుమూల పాఠశాలల్లో పని చేసిన టీచర్లు కొంత రవాణా సౌకర్యం ఉన్న మంచి పాఠశాలలకు బదిలీ అయినా రేషనలైజేషన్ నిబంధనతో రిలీవర్ రాకపోవడం వలన వారు కొత్త స్థానాల్లో చేరకలేక పోయారు. ముఖ్యంగా సీనియర్ , మహిళా ఉపాధ్యాయులు ఇట్టి చర్యలతో తీవ్ర అసంతృప్తికి లోనవుతున్నారని, కనుక ప్రాథమిక పాఠశాలలు బలోపేతం కావాలంటే నిబందనల మేరకు బదిలీ పొందిన ఉపాధ్యాయులను రిలీవ్ చేసి ఎక్కడైనా ఖాళీలు మిగిలిపోతే కొత్త ఉపాధ్యాయుల నియామకం అయ్యేవరకు తాత్కాలికంగా విద్యా వాలంటీర్లను నియమించాలని డిమాండ్ చేశారు. అదే విదంగా ఈ బదిలీలలో చాలా మంది ఉపాధ్యాయులు స్పౌస్ తప్పడు సమాచారం ఇచ్చి ఉపాధ్యా యులకు నష్టం చేసిన వారి పైన శాఖ పరమైన చర్యలు తీసుకోవాలన్నరు. ప్రతి పాఠశాల లో స్కవెంజర్‌లను నియమించాలని అన్నారు.

జెడ్పీ కో ఆప్షన్ మెంబర్‌కు ఘన సన్మానం



గట్టు : మండల కేంద్రంలోని ఎంపీపీ కార్యాలయం ఎంపీపీ విజయ్ కుమార్ ఆధ్వర్యం లో జెడ్పీ కో ఆప్షన్ మెంబర్ పదవి కాలం పూర్తి కావడంతో ఇమామ్ సాబ్‌ని శాలువా , మెమోటోతో ఘనంగా సన్మానించారు . ఈ కార్యక్రమంలో. గట్టు మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు మాచర్ల ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

అర్చకులపై వచ్చిన ఆరోపణలు వాస్తవమే..

- ప్రజాసేకరణలో నిజనిర్ధారణ చేసిన ప్రజలు
- నిబంధనలు అతిక్రమించిన వారిపై కఠినచర్యలు
- దేవాలయ కార్యనిర్వాహణ అధికారి సత్యచంద్రారెడ్డి

ఊర్కొండ : నాగర్‌కర్నూల్ జిల్లా ఊర్కొండ మండలం ఊర్కొండపేట పబ్బతి ఆంజనేయస్వామి దేవాలయంలో విధులు నిర్వహిస్తున్న దత్తాత్రేయశర్మ, శ్రీనివాస్ శర్మలపై వస్తున్న ఆరోపణలు వాస్తవమేనని ప్రజాసేకరణలో వెల్లడైనట్లు దేవాదాయశాఖ ఇన్‌స్పెక్టర్ వీణదరి, ఆలయ కార్యనిర్వాహణ అధికారి సత్య చంద్రారెడ్డిలు తెలిపారు. మంగళవారం ఊర్కొండ మండలంలోని ఊర్కొండపేట పబ్బతి ఆంజనేయస్వామి దేవాలయ ప్రాంగణంలో దేవాదాయశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రజాసేకరణ.. అర్చకులుగా కొనసాగుతున్న దత్తాత్రే యశర్మ, శ్రీనివాస్ శర్మలపై వస్తున్న ఆరోపణలు,కలెక్టర్, దేవాదాయశాఖ ఉన్నతాధికారులకు ఇచ్చిన ఫిర్యాదులపై విచారణ జరపగా.. అట్టి ఆరోపణలు వాస్తవమేనని ఊర్కొండ, ఊర్కొండపేట, పరిసర గ్రామాల ప్రజలు, భక్తులు రాతపూర్వకంగా రాసి దేవాదాయశాఖ అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా దేవాలయంలోని సమస్యలపై పలువురు మాజీ సర్పంచ్‌లు, ఆయా గ్రామాల పెద్దలు మాట్లాడుతూ.. ఆలయంలో ఇదివరకు క్లర్క్‌గా పనిచేసిన ఓ ఉద్యోగి బియ్యం దొంగతనం విషయంలో సస్పెండ్ అయిన ఉద్యోగిని మళ్లీ ఇక్కడికి ఎందుకు తీసుకువచ్చారని ఈఓను ప్రశ్నించారు. ఈ దేవాలయం ఎండో మెంట్‌దా లేక ఊర్కొండపేట దా.., ఆలయంలో అసలైన ప్రధాన అర్చకులు ఎవరు..? అంటూ పలు ప్రశ్నల వర్షం కనిరిపించడంతో స్పందించిన ఈఓ ప్రతి విషయంపై దేవదాయశాఖ ఉన్నతాధికారులకు నివేదికలు పంపించి శాఖపరంగా కఠినచర్యలు తీసుకుంటామని తేల్చిచెప్పారు. దేవాలయం విషయంలో ఎలాంటి సమస్యలు ఉన్న మొదట నాదృష్టికి తీసుకురావాలని, లేదా రాతపూర్వకంగా రాసి ఇవ్వాలని ఆలయ ఈఓ తెలిపారు. భక్తులకు కలుగుతున్న ఇబ్బందులను తొలగించి, మళ్లీ సమస్యలు తలెత్తకుండా చూస్తానని ఈఓ తెలిపారు.

